सत्यमेव जयते

భారత ప్రభుత్వం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

# నిష్ఠ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమగ్రాభివృద్ధి కై జాతీయస్థాయి కార్యక్రమం

# కళ అనుసంధానిత అభ్యసనం

**(Art Integrated Learning)**

విద్య మా హక్కు

సమగ్ర శిక్షా

అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

**సమగ్రశిక్షా**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**2020**

# కళ అనుసంధానిత అభ్యసనం

## (Art Integrated Learning)



### పరిచయం/అవలోకనం

సబ్జెక్టుల బోధనలో కళలను కలపడమంటే కళలను బోధనాభ్యసన ప్రక్రియలలో భాగంగా మార్చడం. కళలు దృశ్య కళలు, ప్రదర్శన కళలు, సాహిత్య కళలు మూడు రకాలు. తరగతి గది అభ్యసనానికి ఎక్కడైతే కళలను ఆధారంగా చేసుకుంటారో అక్కడ కళల అనుసంధానిత విద్యాప్రణాళిక అనుసరిస్తున్నట్లు మనం తెలుసుకోవాలి. పాఠ్యాంశాల భావనల సమగ్ర అవగాహనకు కళలు కేంద్రంగా ఉన్న విద్యాప్రణాళిక సహాయం చేస్తుంది. వివిధ సబ్జెక్టుల భావనలను తార్కికంగా, అభ్యాసి కేంద్రీకృతంగా మరియు అర్థవంతమైన మార్గాలలో బోధించడానికి కళల అనుసంధానిత విద్యాప్రణాళిక సమగ్రంగా ఉపయోగపడుతుంది. కళలను ప్రధానంగా బోధనలో వినియోగిస్తూ గణితం, విజ్ఞానశాస్త్రాలు, సాంఘికశాస్త్రాలు మరియు భాషలలోని అమూర్త భావనలను (Abstract concepts) సహసంబంధ పరచ వచ్చు అనుసంధానించవచ్చు మూర్తభావన కలిగే విధంగా ప్రభావవంతగా నేర్చుకునే విధంగా కళ కేంద్రిత బోధన సహాయపడుతుంది. ఈ విధంగా నేర్చుకోవడం సమగ్రం, ఆనందకరం, అనుభవాత్మకం. ఈ మాడ్యూల్ కళలను వివిధ సబ్జెక్టులలో ఏ విధంగా సమీకృతం చేయవచ్చునో ఉదాహరణలద్వారా వివరిస్తుంది. మెరుగైన అభ్యసనాన్ని సులభతరం చేయడానికి సౌలభ్యకర్త/ శిక్షకుడు సిసిఈ నైపుణ్యాలను సాధనాలను వివిధ దశల్లో వినియోగించి అభ్యసనాన్ని సులభతరం చేస్తాడు. శిక్షణ ప్రణాళిక సరళంగా ఉంది కాబట్టి సౌలభ్యకర్త అభ్యసన లక్ష్యాల సాధనకు ఎంపిక చేసిన అభ్యసన ఫలితాల సాధన కొరకు ప్రణాళిక సవరించుకోవచ్చు. ఈ మాడ్యూల్‌లో సౌలభ్యకర్తలకు /శిక్షకుల ఉపయోగార్థం

4-5 సెషన్‌లు సూచించారు. అవసరమైతే ఫెసిలిటేటర్లు అదనపు సెషన్లను నిర్వహించే ప్రణాళికలు రూపొందించుకోవచ్చు.

**ఈ మాడ్యూల్ యొక్క లక్ష్యాలు ఏమిటంటే ...**

- బోధన సాధనాలుగా కళలు ప్రతి విద్యార్థి సమగ్ర అభ్యసనాభివృద్ధి పై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో అవగాహన చేసుకొనుట.
- వివిధ కళాత్మక అనుభవాలతో పరిచయం వల్ల కళలను తమ సృజనాత్మక వ్యక్తీకరణ మాధ్యమాలుగా వినియోగించుట.
- వివిధ సబ్జెక్టుల బోధన ఆకర్షణీయంగా ఉండడానికి వయసుకు తగిన కళానుభవాల బోధన నైపుణ్యంతో కూడిన ప్రణాళికతో నిర్వహించుట.

## కళ-అనుసంధాన అభ్యసనంపై ప్రశ్నలు-సమాధానాలు

## కళ-ఆధారిత (ఆర్ట్ ఇంటిగ్రేటెడ్) అభ్యసనం అంటే ఏమిటి?

సమీకృత (ఇంటిగ్రేటెడ్)కు నిఘంటువులో అర్థం 'భాగాల మొత్తాన్ని ఏకీకృతం చేయడం' అందువల్ల ఆర్ట్ ఇంటిగ్రేషన్ అంటే భాషల బోధన, సాంఘిక అధ్యయనాలలోనూ గణితం వంటి విభిన్న పాఠ్యాంశాల బోదనలో కళలను సమీకృతం చేయుట. అభ్యసనాన్ని కళతో పరస్పరం సంబంధం కల్పించి సులభంగా అవగాహన కల్పించవచ్చు. అందువల్ల అంతర్గతంగా ఉన్న నైరూప్య భావనలను వివిధ రూపాలను ఉపయోగించి సంక్షిప్తీకరించవచ్చు. ఈ విధంగా నేర్చుకోవడం విషయపరిధినిమించి జ్ఞానం, అవగాహన అభివృద్ధికి సహాయపడుతుంది. కళలను ప్రశంసించడాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిని సంపూర్ణ లేదా సమగ్ర అభ్యసనం అంటాం. వ్యక్తీకరణకు కూడ ఒక భాషను అందిస్తుంది. ఈ వ్యక్తీకరణ దృశ్య లేదా ప్రదర్శన రూపంలో ఉంటుంది.

## దృశ్యకళలు మరియు ప్రదర్శన కళలు అంటే ఏమిటి?

చిత్రలేఖనం (painting) ఫోటోగ్రఫి, అద్దకం (paint making), మట్టితో చేసిన నమూనాలు శిల్పం (sculpture) అనుప్రయుక్త కళ (applied art) మరియు హస్తకళలు (crafts) వంటి వాటిని దృశ్యకళలు (Visual arts) అంటారు. ప్రధానంగా చూడటం ద్వారా ప్రశంసించడానికి లేదా గ్రహించడానికి ఉద్దేశించిన కళారూపాలు, దృశ్యకళలు ప్రదర్శన కళలలో (performing arts) శారీరక మరియు వాచిక నైపుణ్యాలు, ముఖ కవళికలు మరియు కదలికల ద్వారా కళాత్మక వ్యక్తీకరించబడుతోంది. వాటిలో నృత్యం, సంగీతం (స్వర, వాయిద్యం) థియేటర్, తోలుబొమ్మ (puppets), కథచెప్పడం, మౌఖిక అభినయం (మైమ్) మార్షల్ కళలు' (Marshal arts) ఇంద్రజాల ప్రదర్శన (Magic performance) సినిమా మొదలైనవి ఉన్నాయి.

## 'కళావిద్య' లేక కళ అనుసంధానిత విద్యకు మధ్య తేడా ఏమిటి?

కళా విద్య (Art Education) అనేది ఇంద్రియ అన్వేషణకు తోడ్పడే ప్రక్రియ. ఇది జవాబులు, సాధనాల ద్వారా భావవ్యక్తీకరణకు అవకాశం కల్పిస్తుంది. ఈ వ్యక్తీకరణ కేవలం పదాలతో కూడినదే కాకపోవచ్చు.



ఇది (Non verbal) శాబ్దికేతర వ్యక్తీకరణగా ఉండవచ్చు. అనగా అది పాట (song) చిత్రలేఖనం (painting) ప్రదర్శనల రూపంలో (Performances) ఉండవచ్చు.

కళలతో కూడిన విద్య అనగా కళలను విద్యాప్రణాళికలో బోధనాభ్యసన ప్రక్రియలో వినియోగించడం. వివిధ సబ్జెక్టులలో వివిధ కళారూపాలను ఉపయోగించడం ద్వారా సబ్జెక్టులలోని అమూర్తభావనలను వివరించవచ్చు. కళలతో సమన్వయం చేయబడిన తరగతి గదులు విద్యార్థులకు వారి మనస్సు, హృదయం శరీరం నిమగ్నమయ్యేటట్టు అభ్యసనానుభవాలు కలిగిస్తాయి. ఇలాంటి సందర్భాలలో విద్యార్థులలో బహుళ నైపుణ్యాలను, సామర్థ్యాలను వినియోగించుకోవడానికి కళలు తోడ్పడుతాయి.

## అభ్యసన ప్రక్రియను సమగ్రంగా అనుభవ పూర్వకంగా మార్చడంలో కళల పాత్ర ఏమిటి?

కళలలో నిమగ్నమై ఉన్నప్పుడు పరిశీలించడం, ఆలోచించడం, ఊహించడం, అన్వేషించడం ప్రయోగాలు చేయడం, సృష్టించడం, అనుసృజీకరించడం, వ్యక్తీకరించడం వంటివి వివిధ దశలలో చేస్తారు. ఈ అన్ని దశలలో విద్యార్థులకు చెందిన జ్ఞానాత్మక రంగం (cognitive domain) మానసిక చలనాత్మకరంగం (psychomotor domain) మరియు భావావేశ రంగం (affective domain) అనే మూడు రంగాలు పూర్తిగా నిమగ్నం కావాలి. ఇది అభ్యాసకుని యొక్క సమగ్ర మరియు సంపూర్ణ ప్రయోగాత్మక స్వభావాన్ని కలిగి ఉంది. మిగతా విషయాలతో అవకాశాన్ని సృష్టిస్తుంది. ఆ విధంగా ఒక బలమైన పునాది ఏర్పడుతుంది.

## అభ్యసన ఫలితాలను సాధించుటలో కళ-అనుసంధానిత అభ్యసనం ఎలా ఉపయోగపడుతుంది?

ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ కళ సమీకృత అభ్యసనం జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక భావావేశ రంగాలలో నిమగ్నమై ఉంది. కావున సామర్థ్యాధారిత అభ్యసనం (competancy based learning) మరియు సమగ్ర అభ్యసన ఫలితాలకు కావలసిన బోధన అవసరములను కూడ సమకూరుస్తుంది.

## కళాధారిత అభ్యసనాన్ని ఒక ఆహ్లాదకరమైన మరియు సంతోషకరమైన అభ్యాసనముగా ఎందుకు భావించాలి?



ప్రతి అభ్యాసకుడు భిన్నంగా మరియు ప్రత్యేకంగా వ్యక్తీకరించడానికి స్వేచ్ఛ ఉన్నచోట ఒకరి ఊహ మరియు ఆలోచనలకు భయరహిత వ్యక్తీకరణకు కళలు సహజ మాధ్యమంగా ఉపయోగపడ్తాయి. ఈ కళ సమీకృత అభ్యసనం పాఠశాల స్థాయిలో ప్రతి అభ్యాసకునికి అన్వేషణలు, అనుభవాలు వ్యక్తీకరించడానికి సృజనాత్మక

సహకారాన్ని అందిస్తుంది. ఇక్కడ అభ్యాసకునికి కళ ఒక ప్రక్రియగా అనుభవాన్ని ఇవ్వడానికి ప్రోత్సహిస్తుంది. ఫలితాన్ని సాధించుటలో కలిగే భయాన్ని అధిగమించడంలో సహాయ పడుతుంది. ప్రతిఫలం గురించి చింతించకుండా పనిచేయడం మరియు నేర్చుకోవడం ద్వారా వారి ఆనందాన్ని బలోపేతం చేస్తుంది. కళలు విభిన్న అభ్యసన అవసరాలను కూడ తీరుస్తాయి. ప్రతి అభ్యాసకునికి ఫలితాలు సాధించాలన్న ఒత్తిడి లేకుండా ఒక అంశాన్ని లోతుగా అన్వేషించే మరియు ప్రత్యామ్నాయ మార్గాలను అందిస్తాయి. ఇది ఆనందకరమైన అభ్యసనానికి దారి తీస్తుంది. దీనివల్ల అభ్యాసకునికి శోధన ద్వారా మరియు ప్రయోగం ద్వారా తన అభ్యసన ప్రతిఫలితాలను రాబట్టే అవకాశం పుష్కలంగా కలుగుతుంది.

కళకు సంబంధించిన అంశాల్లో సరియైన (✓) లేదా తప్పు (×) సమాధానం అనే ప్రసక్తి ఉండదు. జ్ఞానం ప్రయోగాత్మక విధానంలోనే సాధ్యమౌతుంది.

## సమ్మిళిత వాతావరణాన్ని కల్పించడంలో కళ ఆధారిత అభ్యసనం ఎలా తోడ్పడుతుంది?

నిరక్షరాస్యులు, ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లలు, వికలాంగుల నుండి లేదా బాలికల నుండి కళాకృతిని వేరు చేయవలసిన అవసరం లేదు. కళ అనేది స్వీయ వ్యక్తీకరణ కాబట్టి, వెనుకబడిన వారికి వారి కళాకృతుల ద్వారా వారి అంతరంగిక భావాలను వ్యక్తీకరించడానికి ఇది సహాయపడుతుంది. అదేవిధంగా సామాజిక వెలివేతకు గురైన వర్గాలకు చెందినవారు తరగతిలోని ఇతరులతో కలిసి సులభంగా పనిచేయవచ్చు. ఎందుకంటే కళ అనేది ఎవరి వద్ద పూర్తి సమాధానం లేని ప్రయాణం. కళలకు చెందిన కృత్యాలలో పిల్లలను ఒకరితో ఒకరు పరస్పరం మమేకం కావడానికి అవకాశం కలుగుతుంది. తద్వారా అవరోధాలు క్రమంగా తొలగిపోతాయి. మరియు విభిన్న నేపథ్యాలకు చెందిన పిల్లలు తమలో తాము సంభాషించుకోవచ్చు.

ఈ విషయంపై మరింత సమాచారం కోసం కళపై శిక్షణ ప్యాకేజీలో తరచుగా అడిగే ప్రశ్నలు మాడ్యూల్ నంబరు 4 మరియు 5 ని చూడండి. ప్రాథమిక ఉపాధ్యాయులకు విద్య www.mcert.nic/in/departments.

### అభ్యసన ఫలితాలు - SRGలు

ఈ మాడ్యూల్‌పై శిక్షణ పొందిన తర్వాత SRGలు / ఉపాధ్యాయులు వీటిని చేయగలుగుతారు.

- కళలను ఒక సబ్జెక్టుగా నేర్చుకోవడం, కళలను ఒక బోధనా సాధనంగా వినియోగించడంలోని భేదాన్ని గుర్తిస్తారు.
- కళలతో కూడిన అభ్యసనం విద్యార్థులలో మరింత సమగ్ర అభ్యసనానికి తోడ్పడే విధానాన్ని అవగాహన చేసుకుని వివరించగలుగుతారు.
- వివిధ సబ్జక్టులలో కళలతో కూడిన అభ్యసనానికి సంబంధించిన ప్రణాళికలు రూపొందిస్తారు.
- సృజనాత్మక వ్యక్తీకరణకు కళాత్మక కౌశలాలకు కళ ఒక సాధనంగా దోహదపడడాన్ని ప్రశంసిస్తారు.
- ఈ మాడ్యూలును ఉపయోగించడం ద్వారా శిక్షణ కార్యక్రమాల్లో కళలతో కూడిన అభ్యసనానికి

చెందిన వివిధ సెషన్లను నిర్వహించి దీనికి సంబంధించిన నైపుణ్యాల సాధనకు సౌకర్యకర్తగా వ్యవహరిస్తారు. సృజనాత్మక, కళాత్మక వ్యక్తీకరణలకు కళను ఒక సాధనంగా, నైపుణ్యంగా ఉపయోగపడుతుందని ప్రశంసిస్తారు.

## సౌకర్యకర్తకోసం మార్గదర్శకాలు

సెషన్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ కింది అంశాలు సౌకర్యకర్త గమనంలో ఉంచుకోవాలి.

### ఎ) సెషన్ కోసం వనరులు

- సెషనును నిర్వహించేటప్పుడు అవసరమైన సందర్భాలలో హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ వనరులను (వీడియో క్లిప్‌లు, స్లైడ్‌షోలు) మొదలైనవి వినియోగించడం.
- సెషన్ నిర్వహణ సమయంలో జట్టు పనుల్లో భాగంగా కళలను వివిధ విషయాలలో సమ్మిళితం చేయడానికి పాఠ్య పుస్తకాలను/సంప్రదాయ గ్రంథాలను వినియోగించాలి.
- ఇటువంటి కృత్యాలకు అవసరమైన మూలవనరులను సమకూర్చుకోవాలి.

వివిధ రంగుల చార్ట్ పేపర్లు, పెన్సిళ్ళు, స్కెచ్ పెన్నులు, గుర్తులు, ఫ్లిప్ చార్టులు, బొటనవేలు పిన్నులు, బ్రౌన్‌షీట్లు లేదా డ్రాఫ్టింగ్ పేపరు, డిస్ప్లేలు, రంగులు, డ్రాయింగ్‌షీట్లు క్లేమోడలింగ్ కోసం బంకమట్టి, కత్తెర, జిగురు, ధ్వని ఉత్పత్తి చేసే సాధనాలు (AV) కృత్యాల కొరకు అవసరమైన దుస్తులు మొదలైన వాటిని వేదిక అమరికకు అనుగుణంగా ఏర్పాటు చెయ్యాలి. (వస్తువులను సేకరించేటపుడు ధరతక్కువగా ఉన్న, ఉచితంగా లభించేవి స్థానికంగా దొరికే సామగ్రిని వినియోగించడం అవసరమని సూచన).

- కళ అనుసంధానిత అభ్యసనం సెషన్ కృత్యాలలో కూడి ఉంటుంది. కాబట్టి కృత్యాల నిర్వహణ సమయంలో పాల్గొనేవారు మరియు సౌకర్యకర్తలు (ఫెసిలిటేటర్స్) సులభంగా అటు ఇటు వెళ్ళడానికి అనుకూలమైన విశాలమైన ఒక శిక్షణ గది గుర్తించి సిద్ధం చేసుకోవాలి.

### బి) సెషన్ కోసం విద్యా విషయక ప్రణాళిక

- కళ అనుసంధానిత అభ్యసనం మాడ్యూల్ పూర్తిగా చదివి మీకు మరింత సౌకర్యవంతంగా ఉండే కృత్యాలను ఎంపిక చేసుకోండి. మీరు కళ అనుసంధానిత అభ్యసనం భావన ఆధారంగా సొంత సెషన్‌లనుకూడ రూపొందించవచ్చు.
- మాడ్యూల్‌లో బోధన వ్యూహాలతోపాటు, మదింపు వ్యూహాలకు సంబంధించిన సూచనలు ఉన్నాయి. వీటిని ఉపాధ్యాయులు ఉపయోగించుకొని మదింపును కూడ అభ్యసనంలో భాగంగా నిర్వహించాలి.
- పాఠశాల సబ్జక్టుల ఆధారంగా సెషన్లను రూపొందించారు. దీనివల్ల వారి వారి సబ్జక్టులకు సంబంధించి కళ అనుసంధానిత అభ్యసనం గురించి ఉపాధ్యాయులు అవగాహన చేసుకో గలుగుతారు. వారు వారిపై సెషన్ల గురించి కూడ ప్రణాళిక తయారు చేసుకోవచ్చు.

- ప్రతి సెషన్లో రెండు రకాల అభ్యసన ఫలితాలు (Learning out comes) ఉంటాయి. అందులో ఒకటి SRG/ఉపాధ్యాయులకు సంబంధించినది. వివిధ సబ్జెక్టులు మరియు జీవనైపుణ్యాలకు (life skills) కు సంబంధించిన రెండవది.
- ఆంధ్రప్రదేశ్‌లో 72 శాతం పాఠశాలల్లో బహుళ తరగతి బోధన (మల్టీగ్రేడ్ టీచింగ్) ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పాఠశాలల్లో జరుగుతోంది. ఇలాంటి పాఠశాలల్లో కళాధారిత బోధనాభ్యసన విధానాలపై అవగాహన కల్పించడం ద్వారా బహుళ తరగతి బోధనను సులభతరం చేయవచ్చు.
- ఉపాధ్యాయులందరూ శిక్షణలో వందశాతం పాల్గొనేలా వారిలో నెలకొన్న స్తబ్ధత తొలగించేలా, మేధోమథనం, చర్చలు, నిర్వహించడానికి ఉపయోగపడే కృత్యాలతో కూడిన ప్రణాళికను రూపొందించుకోవాలి.

## సి) కళ అనుసంధానిత అభ్యసనం - కళలు బోధించే ఉపాధ్యాయుల పాత్ర

కళలను పాఠశాల విద్యలో అన్ని స్థాయిలలోను ఆనందకరమైన, అనుభవ పూర్వక అభ్యసనానికి ఉపయోగపడే విధంగా అనుసంధానం చేయవచ్చు. ప్రోత్సహించవచ్చు. ఇక్కడ కళాబోధకులతో పాటు ప్రతి ఉపాధ్యాయుడు కళను ఒక మాధ్యమంగా ఉపయోగించుకునే నైపుణ్యాన్ని పొందాలి. అర్థం చేసుకోవాలి కూడా.

కళ అనుసంధానిత అభ్యసనంలో కళాబోధకులు ద్విపాత్రాభినయం (Dual task) నిర్వహించాలి. ఉభయ తారకంగా వ్యవహరించాలి.

### కళ - అనుసంధానిత అభ్యసనం సెషన్-1

విషయము : ఇంగ్లీషు, తరగతి : 8, (A short monsoon day)

ఈ సెషన్ ఆధారంగా విద్యార్థులు ఈ కింది అభ్యసన ఫలితాలను సాధిస్తారు.

### ప్రాథమికోన్నత స్థాయి : ఇంగ్లీషులో

### అభ్యాసకుడు/పాఠకుడు

- పాఠశాలలు, రైల్వేస్టేషన్, మార్కెట్, విమానాశ్రయం, సినిమాహాల్ వంటి ప్రజలు సందర్శించే ప్రదేశాలలో ఇచ్చే సూచనలకు స్పందిస్తారు.
- వివిధ సందర్భాల్లో సన్నివేశాల్లో కళలను ప్రశంసించగలుగుతారు. ఉదా : పాఠ్యపుస్తకం ఆధారంగా పాఠ్యపుస్తక పరిధిని దాటి ఉత్సుకతతో సరైన పదజాలం, వ్యాకరణాంశాలు వినియోగిస్తూ ప్రశంసించగలరు.
- వివిధ కార్యక్రమాలు / కృత్యాలు అనగా పాత్రపోషణ (రోల్‌ప్లే), స్కిట్, నాటకం (డ్రామా) డిబేట్, ప్రసంగం, వక్తృత్వం, ఉపన్యాసం, క్విజ్ వంటి వాటిల్లో పాల్గొనడం వీటిని పాఠశాలలో గాని మరి ఏ ఇతర సంస్థలోనైనా నిర్వహించవచ్చు.

- వాస్తవ మరియు కల్పిత కథలను చెప్పగలగడం.
- జీవిత అనుభవాలను చెప్పగలగడం.
- జీవితానుభవాలకు సంబంధిత భావనల గురించి వాటిని చదివి పోల్చి, విభేదించి మరియు విమర్శనాత్మకంగా ఆలోచించి వ్యక్తీకరించండి.
- ముద్రిత (ప్రింట్), అంతర్జాల (ఆన్‌లైన్), నోటీసుబోర్డు / వార్తాపత్రిక మొదలగు వాటి నుండి సమాచారాన్ని సేకరిస్తూ ఒక వ్యాస ప్రతిని సిద్ధం చేయగలగడం.

- ఈ మాడ్యూల్ సామర్థ్య ఆధారిత (competency based) అభ్యసనాన్ని ప్రతిబింబిస్తున్నది. కావున ఉపాధ్యాయులు అభ్యసన ఫలితాలను ఆధారం చేసుకొని వివిధ కృత్యాలను రూపకల్పన చేయాలి.
- ఈ కృత్యాలు అభ్యసన ఫలితాల ఆధారంగా రూపొందించారు. వీటిని NCERT పాఠ్యపుస్తకాల నుంచి తీసుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో మన పాఠ్యపుస్తకాలు, పాఠ్యప్రణాళిక (సిలబస్)ను ఉపయోగించాలి.

## కళాసామగ్రి మరియు కళాపరికరాల అవసరం

పేపర్ మరియు పెన్సిల్స్, కత్తెర, జిగురు, చార్టులు, క్రేయాన్లు, పాత వార్తా పత్రికలు, మేగజైన్లు, స్కెచ్ పెన్నులు, డబుల్ సైడెడ్ టేప్, సెల్లోటేపు, సరళమైన సంగీతాన్ని వినిపించడానికి (నేపధ్య సంగీతం కొరకు) డప్లి లేదా మంజీరాస్ మొదలగునవి అవసరం కావచ్చు.

సుమారుగా కృత్య నిర్వహణకు పట్టే సమయం : 2 గంటల 40 ని॥లు

**బోధనాభ్యసన ప్రక్రియలు**

### కృత్యం-1 (10 నిమిషాలు)

***'వర్షం' కురుస్తున్న రోజు. (వర్షపు చినుకు శబ్దం పడుతున్నట్లుగా, వర్షంలో తడుస్తున్నట్లుగా నటించాలి).***



మనందరం నిలబడి ఒకవేలితో, మళ్ళీ రెండు వేళ్ళతో, మూడు వేళ్ళతో, నాలుగు వేళ్ళతో, మళ్ళీ ఐదు వేళ్ళతో చినుకులు పడుతున్న శబ్దం సృష్టించాలి.

అదే అనుభవాన్ని కళ్ళు మూసుకుని చేయాలి. ఇక్కడ కూడా ఒకటి నుండి ఐదు వేళ్ళతో ఐదు నుండి ఒక వేలి దాకా మారుస్తూ చినుకులు పడుతున్న శబ్దం సృష్టించాలి. ఈ చినుకుల శబ్దం చిన్నవర్షం నుంచి పెద్ద వర్షం పడుతున్నట్లుగానూ, తరువాత పెద్ద వర్షం నుండి చిన్న వర్షానికి మారుతున్నట్లుగానూ వేళ్ళతో శబ్దాలు చేస్తూ వర్షాన్ని ఆనందిస్తూ కళ్ళు మూసుకుని కూడా ఈ కృత్యాన్ని చేయాలి.

**ఈ కృత్యానికి సంబంధించిన ప్రశ్నలు**

- మీరు వర్షపు శబ్దాన్ని వింటున్నారా?
- మీ చిన్నప్పటి వర్షంలో తడిసిన అనుభవం ఏదైనా మీకు గుర్తుందా?
- మీరు వర్షంలో తడుస్తున్నట్లుగా నటిస్తున్నప్పుడు ఎలాంటి అనుభూతి కలుగుతుంది?

## కృత్యం-2 (10 నిమిషాలు)

***'వర్షం' కురుస్తున్న రోజు. (వర్షపు చినుకు శబ్దం పడుతున్నట్లుగా, వర్షంలో తడుస్తున్నట్లుగా నటించాలి).***

వర్షం నృత్యం ప్రారంభించే ముందు శిక్షణార్థులు ఈ కింది సూచనలు అర్థం చేసుకునేటట్లు చూడండి.

**సూచనలు** : భారీ వర్షం పడుతోంది ... పరుగెత్తండి ... పరుగెత్తండి. అని సంగీతానికి / పాటకు అనుగుణంగా పాడుకుంటూ పరుగెత్తాలి. విషయ నిపుణుడు / రిసోర్సు పర్సన్ పాడుకుంటూ పరుగెత్తాలి. విషయ నిపుణుడు / రిసోర్స్ పర్సన్ సమూహాలలో చెప్పిన సభ్యుల సంఖ్యకు అనుగుణంగా వర్షంలో తలదాచుకున్నట్లు నటిస్తూ జట్లుగా ఏర్పడాలి. ఉదాహరణకు 'ఐదు' చెబితే 'ఐదుగురు' జట్లుగా చేరి తలదాచుకున్నట్లు అభినయించాలి. ఒకవేళ మీరు ఐదుగురు కంటే ఎక్కువ లేదా అంతకంటే తక్కువ మంది ఉన్నా వారు ఆటనుండి వైదొలగాలి.

పాల్గొనేవారిని / శిక్షణార్థులను కావలసిన సంఖ్యలో సమూహాలుగా విభజించడానికి ఆటను ఇలాగే కొనసాగించవచ్చు. పాల్గొనే వారందరూ భారీ వర్షం పడుతోంది ... పరుగెత్తండి ... పరుగెత్తండి అని అంటూ సంగీత వేగంతో లేదా పైన వవరించిన విధంగా వేర్వేరు దిశల్లో పరుగెత్తడానికి ప్రయత్నిస్తారు. వారు కోరుకున్న సంఖ్యను చేరనుకొనేవరకు ప్రక్రియను పునరావృతం చేయండి. ఈ కృత్యం ఉద్దేశ్యం కేవలం లయకు అనుగుణంగా పాడి సమూహాలను తయారు చేయడమే కాదు. సూచనలను అనుసరించడం. కానీ ఈ థియేటర్ ఆటలో ప్రతి ఒక్కరు 'వర్షం'తో మరియు దాని ద్వారా నీటితో అనుసంధానం కావడానికి ఉపయోగపడుతుంది. నాటకం అంతటా ప్రతి సమూహాన్ని వృత్తాకారంలో గానీ, ఎదురెదురుగా అమరికలో కూర్చోమని చెప్పాలి. నిజంగానే భారీ వర్షాలను నిజంగా ఎదుర్కోవడానికి హాలులో ఆశ్రయం కోసం ముందుగానే ఏర్పాట్లు చేసి ఉంటే మంచిది. సమయాన్ని ఆదా చేయవచ్చు.

తదుపరి కృత్యంలో భాగంగా ఇతివృత్తం ఆధారంగా ఎన్ని ప్రశ్నలనయినా జోడించవచ్చు.

**ఈ కింది నమూనా ప్రశ్నలు ...**

1. మీరు వర్షంలో ఆశ్రయం కోసం పరుగెడుతున్నప్పుడు ఏమి ఆలోచిస్తున్నారు?
2. ఈ పరిస్థితి గురించి వారి అనుభవాన్ని ఎవరు పంచుకోవాలనుకుంటున్నారు?

ప్రతి సమాధానం కచ్చితంగా వాటికంటే భిన్నంగా ఉంటుంది. కాబట్టి 5-6 మంది శిక్షణార్థులు ప్రశ్నకు సమాధానం చెప్పనివ్వాలి.

**మదింపు కూడా అభ్యసనమే ...**

- అందరూ తమతమ 'వర్షం' అనుభవాలను చెప్పమనండి. వారు అన్వేషించడానికి మరియు నేర్చుకోబోయే అంశంతో వాటిని అనుసంధానించండి.
- శిక్షణార్థులు/పాల్గొనేవారు పరస్పరం వినడం, ఆలోచించడం అన్వేషించడం, ఊహించడం అనేవి బోధనా విధానంలో పద్ధతులు/ఉపయోగాలు.
- సమాధానాల కోసం శిక్షణార్థుల ప్రయత్నాలు ప్రోత్సహించాలి. అభినందించాలి.
- శిక్షణార్థులలో చొరవ తీసుకునే సామర్థ్యం, దృష్టి పెట్టగలగడం, ఏకాగ్రత, సమయస్ఫూర్తి, గుర్తుంచుకో గలగడం. ఇచ్చిన సూచనలను అనుసరించే సామర్థ్యాన్ని సౌకర్యకర్త గమనించి మదింపు చేయాలి.
- వారి అనుభవాలను తెలుసుకోవడానికి పదజాలం మరియు భావప్రసార నైపుణ్యాలను ఉపయోగించాలి.



## కృత్యం - 3 (30 నిమిషాలు)

### పోస్టర్ తయారీ (గ్రూపు పని)

**ముందుగా మేధో మథనం జరిగేలా ప్రశ్నలు అడగాలి.**

- ఈరోజు వర్షాలు ఎంత ముఖ్యమైనవి అని మీరు భావిస్తున్నారు?
- ఈరోజు నీటి సమస్యను ఒక సమస్యగా మీరు భావిస్తున్నారా?
- ఈ భూమ్మీద మన జీవితాలను వాన ఎలా ప్రభావితం చేస్తుందని మీరు భావిస్తున్నారు?
- 'నీరు మనకు విలువైన వనరు' అని మీరు ఎలా అనుకుంటున్నారు?

పోస్టర్లను తయారు చేయమని చెప్పాలి. పోస్టర్‌లోని విషయం వ్యక్తీకరణకు ప్రదర్శనకు అనుగుణంగా ఉండాలి. మీ జట్టు యొక్క ఆలోచనలను పంచుకోవడానికి వీలుగా జట్లుగా పనిచేయాలి. ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో భాగం కావాలి. ప్రతి జట్టులో ఒకవ్యక్తి దీని గురించి జట్టు నాయకుడిగా వ్యవహరించాలి.

**మేధోమథనం (బ్రెయిన్ స్టార్మింగ్)** : అనేది పాల్గొనే వారిలో సృజనాత్మకతను ఉత్తేజపరిచే ఒక ఆచరణాత్మక అభ్యాసం. ఒక అంశానికి సంబంధించి వీలైనన్ని ఆలోచనలను అందించమని వారిని ప్రోత్సహించాలి. ఈ ప్రక్రియలో మూల్యాకనం / మదింపు లేదు కాబట్టి ఒప్పు లేదా తప్పు స్పందనలు ఉండవు.

**మదింపు (అసెస్‌మెంట్) :** ఈ దశలో పరిశీలన అనే మదింపు సాధనాన్ని (Assement Tool) వినియోగించే అవకాశం కల్పిస్తుంది. మదింపు కూడ అభ్యసనమే అనే అంశాన్ని అవగాహన కల్పించడానికి ఇది దోహదపడుతుంది.

## కృత్యం-4 (30 నిమిషాలు)

### ప్రదర్శన మరియు ప్రశంసలు

పోస్టర్ల తయారీ పూర్తి అయిన తర్వాత అన్ని జట్లకు వారి కృత్యాల్ని ప్రదర్శించటానికి, ఈ అంశంపై వారి ఆలోచనలను పంచుకోవడానికి అవకాశమివ్వాలి. ప్రశంస మరియు క్లిష్టమైన విశ్లేషణలను పరిశీలన రూపంలో స్వీయమదింపు చేయటంతోపాటు తోటి వారు/సమవయస్కులు కూడా మదింపు చేయవచ్చు. కళను అభ్యసన మాధ్యమంగా ఉపయోగించుకొనే వారి సామర్థ్యాన్ని అంచనా వేయడానికి కృత్యాలను కూడ ఉపయోగించుకోవచ్చు.

**స్వీయ మరియు తోటి వారి ద్వారా మదింపు గురించిన సూచనలు/అంశాలు**

- మేధోమథనం (బ్రెయిన్ స్టార్మింగ్) జరిగిందా?
- జట్టులో సమన్వయం ఉందా?
- జట్టు కంటే ఒక వ్యక్తికి ఇస్తే ఈ పోస్టర్ తయారీ కృత్యం బాగుండేదని మీరు అనుకుంటున్నారా?

**తోటి వారి ద్వారా మదింపు / సమ వయస్కుల ద్వారా మదింపు**

**(Pear Group Assement)**

- ఇచ్చిన ఇతి వృత్తానికి అనుగుణంగా పోస్టర్‌లోని విషయం / సందేశం ఏ మేరకు ఉపయోగకరంగా ఉంది?
- పోస్టర్ ద్వారా దృశ్య రూపంలో విషయాన్ని ప్రదర్శించగలిగారా?
- పోస్టర్ చదవగలిగేలా ఉందా?
- పోస్టర్ గురించిన ప్రదర్శన పోస్టర్ ఇతివృత్తానికి సరిపోతుందా?
- పోస్టర్ ఎలాంటి ప్రభావం చూపుతోంది?

**కొనసాగింపు కృత్యం : (10 నిమిషాలు) (Follow up activity)**

జట్టు ప్రదర్శనల తర్వాత సూచించిన ప్రశ్నలు మరియు సమాధానాలు.

**(ప్రతి ప్రశ్నకు 8-10 స్పందనలు ఉండవచ్చు)**

**గమనిక :-** శిక్షణార్థులు ఇచ్చిన సమాధానాలు చార్టు/బోర్డు మీద రాయవచ్చు.

ఈ కృత్యం ప్రాథమిక/ప్రాథమికోన్నత/ఎలిమెంటరీ తరగతులకు ఎంత ముఖ్యమైనదని మీరు భావిస్తున్నారు.

- వాన/వర్షం మరియు "వర్షాలు/వానల ప్రాముఖ్యత" యొక్క ఈ అనుభవాన్ని ఎక్కడ అనుసంధానించవచ్చు / ఏకీకృతం చేయవచ్చు?
- ఈ కృత్యం విద్యార్థుల అభ్యసనానికి ఎలా సహాయపడుతుందని మీరు భావిస్తున్నారు?

## కృత్యం-5 (10 నిమిషాలు)

పైన అడిగిన ప్రశ్నలు - జవాబులు జట్టుపని ఆధారంగా సౌకర్యకర్త కళ అనుసంధానిత అభ్యసనం గురించి స్పష్టతను పొందడం / శిక్షణార్థులను మదింపు చేయడం.

1. కళ-అనుసంధానిత అభ్యసనం (ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్) అంటే ఏమిటి?
2. దృశ్యకళలు మరియు ప్రదర్శన కళలు అంటే ఏమిటి?
3. కళావిద్య మరియు కళ అనుసంధానిత విద్యకు మధ్య తేడా ఏమిటి?
4. అభ్యసన ప్రక్రియను సమగ్రంగా / సంపూర్ణంగా మరియు అనుభవ పూర్వకంగా చేయటంలో కళల పాత్ర ఏమిటి?
5. అభ్యసన ఫలితాలను సాధించడంలో కళ అనుసంధానిత అభ్యసనం (Art integrated learning) ఎలా సహాయపడుతుంది?
6. కళ ఆధారిత అభ్యసనం ఆనందకరమైన అభ్యసనంగా ఎందుకు పరిగణించవచ్చు?
7. సమ్మిళిత వ్యవస్థ నిర్మాణానికి (inclusive setup) కళ-ఆధారిత అభ్యసనం ఎలా సహాయపడుతుంది?

పై ప్రశ్నలకు సమగ్ర వివరణ ఈ మాడ్యూల్ ప్రారంభంలో ఉంది. అయితే ఈ విషయంపై మరింత సమాచారం తెలుసుకోవడానికి ప్రాథమికస్థాయి ఉపాధ్యాయులు ఆర్ట్ ఎడ్యుకేషన్ శిక్షణ ప్యాకేజి నెంబర్లు 4 మరియు 5 లో తరచుగా అడిగే ప్రశ్నలను చూడండి.
*www.ncert.nic.in/departments/www.ncert.nic.in/departments/*

## కృత్యం-6 (25 నిమిషాలు)

### కళ అనుసంధానిత అభ్యసనం గురించి ప్రణాళిక - అభివృద్ధి చేయుట (జట్టుపని)

శిక్షణార్థులను సమూహాలుగా విభజించాలి. ఒక్కొక్క సమూహానికి ఒక్కొక్క సబ్జెక్టు కేటాయించవచ్చు. ఉదాహరణకు తెలుగు/ఉర్దూ/కన్నడం/తమిళం/ఒడియా/ఇంగ్లీషు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఎలిమెంటరీ/ప్రాథమికోన్నత స్థాయికి చెందిన సాంఘికశాస్త్రం, విజ్ఞానశాస్త్రం, గణితం, తెలుగు, హిందీ, ఇంగ్లీషు మొదలగునవి. వంద శాతం శిక్షణార్థులు భాగస్వాములయ్యేలా చూడాలి. కళ అనుసంధానిత అభ్యసనం ఉపగమం ద్వారా స్వీయ అనుభవాలను పొందడానికి ఇది మంచి అవకాశం.

## కృత్యం-7 (25 నిమిషాలు)

**ప్రదర్శన మరియు ప్రశంస :**

- కళ అనుసంధానిత అభ్యసనం సెషన్ ప్రణాళికను పూర్తి చేసిన తర్వాత ప్రతిజట్టు తాము చేసిన పనిని ప్రదర్శించాలి.

| అభ్యసన ఫలితాల సాధన గురించి ఉపయోగించవచ్చు |
|---|

## కృత్యం-8 (10 నిమిషాలు)

కళ అనుసంధానిత అభ్యసనం పునశ్చరణకు ముఖ్యమైన సూచికలు (ప్రశ్న-జవాబు రూపంలో)

- దృశ్య కళలకు వర్తించే ఏవైనా మూడు కృత్యాల పేర్లు చెప్పండి.
- ప్రదర్శన కళలో ఏ అంశాలు ఉంటాయి?
- కళ ఏకీకృ / అనుసంధానిత అభ్యసనం అంటే ఏమిటి?
- కళా విద్యకు కళ అనుసంధానిత విద్యకు మధ్య ఉన్న తేడా ఏమిటి?
- కళ-అనుసంధానిత అభ్యసనం, పాఠశాలవిద్యలో ఏ దశలోనైనా వినియోగించవచ్చా? దీనితో మీరు ఏకీభవిస్తున్నారా?

### ఈ సెషన్‌లో పరస్పరాధారిత అవకాశాలు

| ప్రాథమికోన్నత దశ / ఎలిమెంటరీ దశ | ప్రాథమిక దశ |
|---|---|
| • ఎనిమిదవ తరగతి ఇంగ్లీషు చాప్టర్-2 (T Sunami) సునామి<br>• 7వ తరగతి హిందీ (వసంత్ Part-IV) చాప్టర్-16, బోర్ ఔర్ బర్కా (Bror Aur Barka)<br>• 7వ తరగతి హిందీ (వసంత్ Part-III) (పాస్టర్ 16) పానీ కి కహాని<br>• 7వ తరగతి హిందీ (వసంత్ పార్టు-3) (పాస్టర్ 16) పానీ కి కహాని<br>• 7వ తరగతి హిందీ (Durva Part III)<br>• సైన్స్ 6వ తరగతి, చాప్టర్ నెం. 14 వాటర్ (నీరు)<br>• 7వ తరగతి సైన్సు, చాప్టర్ నెం. 16 Water A Precious Resource Chapter No. 18 - Waite Waster Study వృధానీటి అధ్యయనం | • పరిసరాల విజ్ఞానం (EVS) 5వ తరగతి చాప్టర్-6 ("Every Drop Counts") (ప్రతి నీటిబొట్టూ విలువైనదే)<br>• హిందీ తరగతి-5 చాప్టర్ నెం. 16 పానిరె రాని (Pani Re Rani) Chapter No. 17 Choti Sri Harnasl Nadi |

| ప్రాథమికోన్నత దశ / ఎలిమెంటరీ దశ | ప్రాథమిక దశ |
|---|---|
| • సైన్సు : తరగతి 8<br>Chapter No. 18<br>Pollution of Air and Water<br>వాయు మరియు నీటి కాలుష్యం | |

పై పట్టికలోని ఉదాహరణలు NCERT పుస్తకాలలోనివి. ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తకాల నుండి ఉదాహరణలు తీసుకోవాలి.

ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత / ఎలిమెంటరీ తరగతులలో వివిధ సబ్జెక్టులలో సాధించాల్సిన అభ్యసన ఫలితాలు.

**ప్రాథమికోన్నతదశ - విజ్ఞానశాస్త్రం**

**అభ్యాసకులు :**

ఉదాహరణకు గాలిలో ఉండే కాలుష్య కారకాల కారణంగా పొగమంచు ఏర్పరడటం. మానవులు చేసే పనుల వల్ల నీటి మట్టం క్షీణించడం మొదలైనవి. రోజువారీ జీవితంలో శాస్త్రీయ భావనలు నేర్చుకోవడానికి వినియోగిస్తారు. ఉదా: నీటిని శుద్ధి చేయడం. పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రయత్నాలు చేయటం. ఉదా : వనరులను న్యాయంగా, సక్రమంగా వినియోగించడం, ఎరువులు మరియు పురుగు మందుల నియంత్రిత వినియోగం, పర్యావరణ ప్రమాదాలు మొదలైన వాటిని ఎదుర్కోవడానికి మార్గాలను సూచించడం, రూపకల్పన, అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకోవడంలో సృజనాత్మకతను ప్రదర్శిస్తారు. నిజాయితీ, నిష్పాక్షికత, సహకారం భయం మరియు పక్షపాతాల నుండి స్వేచ్ఛను ప్రదర్శిస్తారు.

**ప్రాథమికోన్నత / ఎలిమెంటరీ తరగతులు - భాష**

విన్న మరియు చదివిన రచనలు (హాస్యము, సాహస, సామాజిక మొదలగు విషయాలపై ఆధారపడిన కథ, కవిత మొదలగునవి) విషయం, సంఘటనలు, బొమ్మలు మరియు పాత్రలు శీర్షిక మొదలగువాటి గురించి సంభాషిస్తారు / ప్రశ్నలు అడుగుతారు / స్వేచ్ఛగా లేక ఉపాధ్యాయుని ద్వారా నిర్ణయించిన కృత్యంలో లేఖన ప్రక్రియను చక్కగా అర్థం చేసుకోవడంతో పాటు తమ లేఖనాన్ని పరీక్షించుకుంటారు. మరియు లేఖన ఉద్దేశ్యం మరియు పాఠకుని బట్టి లేఖనంలో మార్పు చేస్తారు. స్థాయిలను బట్టి ఇతర విషయాలు, వృత్తులు, కళలు మొదలగు (ఉదా : గణితం, సామాన్యశాస్త్రం, సాంఘిక శాస్త్రం, నృత్యకళ, మెడిసిన్ మొదలగునవి. వాటిలో అనువర్తనమయ్యే పదజాలాన్ని తెలుసుకుంటారు. మరియు సందర్భం, స్థితిని బట్టి అతడు లేఖన ప్రక్రియ ఉపయోగిస్తారు.

**ప్రాథమికోన్నత స్థాయిలో కళల విద్య**

తరగతి గదిలో మరియు తరగతి వెలుపల కళాసంబంధిత కృత్యాలలో పాల్గొంటూ ఆనందిస్తారు.

అతను / ఆమె తోటివారు మరియు ఇతరులు తయారు చేసిన ప్రదర్శించిన కళారూపాలను అభినందిస్తారు. కళాసామాగ్రి ఉపయోగించి లేదా ఐసిటి వినియోగించి వివిధ ఇతివృత్తాలపై పోస్టర్‌లు తయారు చేస్తారు. రోల్ ప్లే పర్యావరణ లేదా సామాజిక అంశాల కళాత్మకతను పాత్రపోషణ (రోల్ ప్లే) నాటకీకరణాల ద్వారా ప్రదర్శిస్తారు. (తరగతి గది మరియు పరిసరాలను పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దుతారు, తరగతి గది ప్రదర్శనలలో సహాయపడడం, దృశ్య కళలలో పాల్గొనడం మరియు అభిరుచితో కళా ప్రదర్శనలు చేయడం మొదలైనవి).

## ప్రాథమిక స్థాయి - పరిసరాల విజ్ఞానం

### అభ్యాసకులు

- మనదైనందిన జీవితంలో ప్రాథమిక అవసరాలైన ఆహారం, నీరు మొదలైన వాటి అందుబాటు (యాక్సెస్) గురించి వివరిస్తారు. (ఉదా :- నీటి వనరుల నిల్వ) ఆహార వనరులు (ఆహారం, నీరు) మరియు సాంస్కృతిక జీవితం మధ్య సంబంధాన్ని గుర్తిస్తారు. (ఉదా: ఉష్ణ శీతల / ఎడారుల వంటి ప్రాంతాలలో జీవన విధానాలను వివరిస్తారు).
- పరిశీలనల, అనుభవాల సమాచారాన్ని క్రమబద్ధంగా నమోదు చేస్తారు. (ఉదా : పట్టికలు / స్కెచ్‌లు / ఆటోగ్రాఫ్‌లు / పై చార్టులలో) మరియు దృగ్విషయాలు, నమూనాలు నిర్ధారణలను ముందుగానే ఊహిస్తారు (predicts) కార్యకారణ సంబంధాలను నిర్ధారిస్తారు (cause and effect). ఉదా : తేలే వస్తువులు, మునిగే వస్తువులు, మిక్సింగ్, భాష్పీభవనం, అంకురోత్పత్తి, చెడిపోవడం / పాడైపోవడం / కుళ్ళిపోవడం మొదలగునవి.
- వివిధ రకాల స్థానిక / వ్యర్థ పదార్థాలను ఉపయోగించి పోస్టర్లు, నమూనాలు / మాదిరులు (models) తయారు చేస్తారు. మరియు రచనలు, కవితలు, నినాదాలు యాత్రారచన (travelogues) మొదలైన సృజనాత్మక రచనలు చేస్తారు.
- తమ అనుభవంలోకి వచ్చిన సమాజంలో నెలకొన్న జఠిల సమస్యల గురించి తాము పరిశీలించిన వాటి గురించి, తమకు సంబంధించిన వాటి గురించి అభిప్రాయాలను చెబుతారు. వనరుల లభ్యతలోని వివక్షతను అందుబాటు గురించి ప్రశ్నిస్తారు. తమ గొంతు వినిపిస్తారు.
- సహజ వనరులను ఆదా చేస్తే మార్గాలను సూచిస్తారు. వెనుకబడిన అణగారిన వర్గాల వారి పట్ల సున్నితత్వం (sensitivity) ప్రదర్శిస్తారు.

### జీవన నైపుణ్యాల సాధన

పరిశీలన, చొరవను ప్రదర్శించడం, బృందంతో కలిసి పనిచేయడం, భావప్రసార నైపుణ్యాలు, సమస్యా పరిష్కార నైపుణ్యం నీటివనరుల సంరక్షణ, జాగ్రత్తలు తీసుకోవడం, పర్యావరణ పరిరక్షణ మొదలగువాటి గురించి నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలి.

## సెషన్-2

**కళ కృత్యం పేరు :** సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం మరియు భాషకు సంబంధించిన సందర్భోచిత జానపద కథలు.

**కళ కృత్య రూపం :** కథలు చెప్పుట / థియేటర్ (రంగస్థలం) / తోలుబొమ్మలాట, చేతిపని / డ్రాయింగ్ / సంగీతం / కవిత్వం, కవితలు.

### పరిసరాల విజ్ఞానం

- 6వ తరగతి – పాఠ్యాంశం : జీవులు – పరిసరాలు
- 7వ తరగతి – పాఠ్యాంశం : వాతావరణం మరియు జంతువులు వాతావరణానికి అనుగుణంగా సర్దుబాట్లు చేసుకోవడం.

### సాంఘిక శాస్త్రం

- 6వ తరగతి : Out Past - భాగం-II పాఠ్యాంశం : 2
  గిరిజన తెగల బాటలో
- 7వ తరగతి : Ourt Pasts - భాగం-II పాఠ్యాంశం-7

గిరిజనలో తెగలు, సంచార జాతులవంటి ప్రత్యేకంగా, గుర్తించిన తెగలు

### ఇంగ్లీషు

- Class VI (Honey Suckle : Terxt book in English)
  Chapter - 9 : Desert Animals (ఎడారి జంతువులు)
- Class VI (Honey Suckle : Terxt book in English)
  Chapter - 10 : The Banyan Tree (మర్రి చెట్టు / వృక్షము)
- Class VI (A Pack with the Sun)
  Chapter No.1 : A Tale of Two Birds (రెండు పక్షుల కథ)
- Class VI A pack with the sun
  Chapter No. 4 : The Friendly Mangoes
- Class VI A pack with the Sun What happened to the reptlies
  Chapter No. 9
- Class VIII (It is so happening supplementary reader in English)
  Chapter No.11 How the Camen got is hump
- Class VIII (Honey dew, Textbook in English)
  Chapter No. 6 This is Jody's Fawn
- Class VIII (Honey dew)
  Chapter No.1 The Ant and Cricket (చీమ, క్రికెట్టు)

**సూచిత మదింపు / మూల్యాంకన సాధనాలు (Suggested Assessment Tools)**

పరిశీలనా పత్రం, స్వీయ మూల్యాంకనం, తోటివారి మూల్యాంకనం శీర్షికలు (రూబ్రిక్స్) పోర్ట్ ఫోలియో.

**శిక్షణ లక్ష్యాలు :** జానపద కథల ద్వారా సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం మరియు భాషల మధ్య సమన్వయ క్రోడీకరణను ఈ మాడ్యూల్ పెంపొందిస్తుంది.

**అభ్యసన ఫలితాలు :** సూచించిన వ్యూహాలను అనుసరించిన తర్వాత జాతీయ స్థాయి విషయ నిపుణుల బృందం (National Resource Group) మరియు శిక్షణార్థులు కింది సామర్థ్యాలను సాధిస్తారు / పొందుతారు.

**English భాషలో ...**

**శిక్షణార్థులు**

- విరామ చిహ్నాలను (Punctuation) సరిగా గుర్తించడం, కథనం (Narration) సంభాషణా చాతుర్యం (dialogue delivery) ల ఉపయోగాన్ని గుర్తిస్తారు. కథలోని విషయం ఆధారంగా సంభాషణలు రాస్తారు. తన తోటి వారి వివిధ అనుభవాలను శ్రద్ధగా వినటానికి ఆసక్తి చూపిస్తారు.
- వివిధ రకాల సూచనలను (instructions) అనుసరిస్తారు. వాటిని విని, వివిధ రకాల స్వర భేదాలను ధ్వన్యనుకరణలను సమన్వయ పరుస్తారు. వాటిని సృజనాత్మక కృత్యంలో ఉపయోగిస్తారు. తన గురించి మరియు తన పరిసరాల గురించి మాట్లాడతారు. తన తోటి స్నేహితులతో సంభాషణలలో పాల్గొంటారు. అలాగే ఉపాధ్యాయులు తమ కుటుంబంతో కూడ చిన్న వాక్యాలల్లో మాట్లాడతారు. ప్రతిస్పందిస్తారు.
- పాత్ర పోషణ (Role Play) పద్యపఠనం (Poetry recitation) లఘు నాటిక (Skit) సందర్భోచిత నాటక ప్రదర్శన వంటి వివిధ కృత్యాలలో పాల్గొంటారు.
- తన చుట్టూ ఉన్న విషయాల గురించి ప్రశ్నలు అడుగుతారు. కథలు చెబుతారు. పాఠ్యాంశాలను చదువుతారు. వివిధ విషయాల మీద అవగాహనను పొందుతారు. వివిధ ఆధారాల నుండి విషయాలను సేకరించి వాటికి సంబంధించిన పుస్తకాలను చదువుతారు.

**విజ్ఞానశాస్త్రం / సామాన్యశాస్త్రంలో ...**

**అభ్యాసకులు**

- తార్కిక వాదనలను వినిపిస్తారు. వివరిస్తారు. ముగింపును తెలియచేస్తారు.
- ఆధారాల సహితంగా తాను సమర్థించిన వాటి గురించి వివరిస్తారు.
- నిజ జీవితంలో / దైనందిన జీవితంలో శాస్త్రీయ భావనలను జోడిస్తారు.
- ఆసక్తిని ప్రదర్శిస్తారు. ఉత్సాహంగా విమర్శనాత్మకంగా స్పందిస్తారు.
- సృజనాత్మకంగా ప్రణాళికలు తయారు చేస్తారు.

- కొన్ని సమస్యలకు సరైన పరిష్కారాలు సూచిస్తారు.
- వివిధ కృత్యాల నిర్వహణ గురించి బాధ్యతలు స్వీకరించి చొరవ తీసుకుంటారు.
- ఇతరుల వాదనలను ఓపికగా వింటారు.
- పర్యావరణ పరిరక్షకులకు సూచనలు, సలహాలను ఇస్తారు.
- నిజజీవిత పరిసరాలలో వివిధ రకాల వైవిధ్యాలను ప్రశంసిస్తారు.
- పరస్పరం ఆధారపడడం పట్ల సున్నితత్వాన్ని అభివృద్ధి చేస్తారు.

**సాంఘిక శాస్త్రంలో ...**

**అభ్యాసకులు (Learners)**

- వైకల్యాలు గల వ్యక్తుల పట్ల సహానుభూతిని ప్రదర్శిస్తారు.
- ఎక్కడైనా, ఏదైనా వివక్షత చోటు చేసుకున్న పరిస్థితుల గురించి ప్రతిస్పందిస్తారు.
- వైవిధ్యం కారణంగా తలెత్తే వివిధ సమస్యలపై భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు.
- పరిసరాలను అన్వేషించడానికి ఆసక్తిని చూపిస్తారు.

**కళావిద్య (Art Education) లో ...**

**అభ్యాసకులు :**

- జట్టు కృత్యాలను అభినందిస్తారు.
- తరగతిగదిలో మరియు తరగతి బయట కృత్యాలు చేయడంతో పాటు అతని తోటివారు ఇతరులు చేసిన కళాకృతులను అభినందిస్తారు.
- కళాత్మక సామర్థ్యాలను ప్రదర్శిస్తారు. (తరగతి గది మరియు పరిసరాలను పరిశుభ్రంగా, అందంగా ఉంచడం, తరగతి గది ప్రదర్శనలో సహాయపడడం, దృశ్యకళలో పాల్గొనడం, మరియు ఆసక్తితో కళాప్రదర్శనలు ప్రదర్శించటం మొదలైనవి).

**సంక్షిప్త పరిచయం**

**విజ్ఞానశాస్త్రం**

జానపద కథలలో ఆయా ప్రాంతాల యొక్క సామాజిక, చారిత్రక మరియు సాంస్కృతిక సందర్భాలు ఉంటాయన్న విషయం అందరికీ తెలిసిందే. జానపద కథలు కాల్పనికతను ప్రదర్శిస్తాయి. ఈ కథలలో జంతువులు మాట్లాడటం, మనుషులు చీపురు వంటివి పైకి ఎగరడం లాంటి సంఘటనలు ఉంటాయి. అయితే ఈ జానపద కథలలో కొన్ని శాస్త్రీయ ప్రాతిపదకను కలిగి ఉండవచ్చు. జానపద కథలలో మరియు అద్భుత కథల మనోజ్ఞత మరియు ఆకర్షణ కొనసాగిస్తూనే, ఆ కృత్యాల ద్వారా కాల్పనిక ప్రపంచాన్ని వాస్తవ ప్రపంచం నుండి వేరు చేయడానికి అభినందించడానికి పిల్లలకు మనం సహాయం చేయాలి. వారు జానపద

కథను వర్ణించే ఉదాహరణల ద్వారా పరస్పర ప్రతిచర్యలతో కూడిన కథ చెప్పే సెషన్లలో పాల్గొనాలి. ఈ జానపద కథను పంచతంత్రం కథల నుండి తీసుకున్నారు. కొన్ని శాస్త్రీయ వాస్తవాలను చేర్చడానికి దీనిని కొద్దిగా సవరించారు. కాల్పనికతలో చిన్న పిల్లలు భిన్నమైన ప్రపంచంలో నివసిస్తున్నారు. శాస్త్రీయ పదజాలం భావనలను నేర్చుకోగల ప్రపంచంలో ఈ కళాధారిత అభ్యసనాన్ని విద్యార్థులలో పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రథమ బాధ్యత.

ఈ మాడ్యూల్ జీవులు, వాటి పరిసరాలు, ఆవాసాలలో వైవిధ్యం, వాతావరణం మరియు వాతావరణానికి జంతువులు సర్దుబాటు గురించి ఒక సమగ్రమైన అభ్యసనానికి అవకాశం కల్పిస్తుంది.

**ఈ సెషన్ నిర్వహణకు**

**2 గంటలు సమయం అవసరం**

అవసరమైన సామాగ్రి / స్కెచ్ పెన్నులు / క్రేయాన్స్ / పెయింట్స్ మరియు బ్రష్లు, నెట్క్లాత్ కట్టర్, కత్తెర, ఇతర సామగ్రి అవసరం. (కళ ఆధారిత కృత్యాల గురించి ప్రణాళిక రచించే సందర్భంగా స్థానికంగా లభించే ప్రత్యేక సామగ్రికి ప్రాధాన్యత ఇవ్వడం మంచిది).

**బోధనా వ్యూహాలు**

**సౌకర్యకర్త (ఫెసిలిటేటర్కు సూచనలు)**

అభ్యాసకులు జట్టు కృత్యాలలో నిమగ్నులై ఉంటారు. జట్లను కులం, మతం, లింగం, సామర్థ్యాల పరంగా కాకుండా భిన్నమైనదిగా సమైక్యంగా ఉండేలా జాగ్రత్త పడాలి. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు వారి సామర్థ్యాలకు అనుగుణంగా జట్లలో పాల్గొనాలి.

- సౌకర్యకర్త (ఫెసిలిటేటర్) అన్ని ప్రదర్శనల తర్వాత లేదా ప్రతి ప్రదర్శన తర్వాత చర్చను ప్రారంభించవచ్చు.
- చర్చ సమయంలో గుర్తించాల్సిన వివిధ విభాగాల నుండి విషయాన్ని సమగ్రంగా అనుసంధానించటం, మూల్యాంకనం చేయడం వంటివి ఏకకాలంలో నిర్వహిస్తారు.
- ఫెసిలిటేటర్ తరగతి గదిని ఐదుమంది చొప్పున ఎనిమిదిమంది గ్రూపులుగా విభజించాలి.
- తరగతి గదిలోని విద్యార్థుల సంఖ్యను బట్టి గ్రూపుల సంఖ్య మారవచ్చు. ప్రతి గ్రూపు కూడ సందర్భసహిత చిత్రాలు, పోస్టర్లు, తోలుబొమ్మలు, ఆధారాలు తయారు చేయడం మరియు సన్నివేశాన్ని రూపొందించడం. సంభాషణలు రాయడం వంటివి నిర్వహించేలా చూడాలి.

**జట్లలో స్తబ్ధత తొలగించడానికి ఉత్సాహం కలిగించే కృత్యం**

**(Ice Breaking Activity) (20 నిమిషాలు)**

పరిచయ కార్యక్రమంతో ప్రారంభమవుతుంది. ఆ పరిచయం ఏదైనా ఒక జంతువు ధ్వనిని అనుకరించడం లేదా దాని చిత్రాన్ని గీయడం లాంటి ఒక ఆసక్తికరమైన ప్రక్రియగా ఉండాలి. ప్రత్యేకమైన

ఆ జంతువును వారు ఎందుకు ఇష్టపడుతున్నారో అందరూ వివరిస్తారు. ముఖ భాగాలు, సంకేత భాష, కొన్ని పంక్తుల కథనం, నటన ద్వారా, నృత్యం ద్వారా ఏ భాషలోనైనా లేదా ఎలాంటి కృత్యాల ద్వారా నైనా వ్యక్తీకరించడానికి వారికి స్వేచ్ఛ ఉంటుంది. ఇది ప్రతి ఒక్కరూ సృజనాత్మకంగా ఆలోచించడానికి మరియు ఊహించుకోవడానికి వీలు కల్పిస్తుంది. విషయాలను నూతనంగా ప్రదర్శించే వ్యూహాలు ఇతరులు ప్రదర్శించిన వాటిని విమర్శనాత్మకంగా వినడం పరిశీలించడం జరుగుతుంది.

**సమూహాలకు నటించే బాధ్యతలు**

- డాన్స్ ద్వారా డ్రాయింగ్, అక్షరాల ప్రకారం ఏదైనా కళారూపాన్ని ఉపయోగించడం ద్వారా కేటాయించిన సన్నివేశాల కోసం 1. తలపాగాలు (హెడ్‌గేర్స్) 2. ఆధారాలు (ప్రాప్స్ ) 3. చేతి తొడుగులతో ఆడించే తోలుబొమ్మలు (Gloe Puppets) సందర్భ సహిత చిత్రాలు 4. ముసుగులు (Masks) తోలుబొమ్మలతో కృత్య నిర్వహణకు సమూహాలకు కేటాయించవచ్చు. ఈ కృత్యాన్ని ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిర్వహించవచ్చు).
- అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకోవడంతో ఈ ప్రక్రియలో విభిన్న కేశాలంకరణ వస్త్రాలు మరియు మేకప్‌లను వారికి కేటాయించిన సన్నివేశాల ప్రదర్శన కోసం అవకాశాలు కల్పించింది.
- వారికి కేటాయించిన అంశం గురించి చర్చించండి. ప్రణాళిక తయారు చేయమని చెప్పండి. సన్నివేశాన్ని ప్రదర్శించ మనండి. ఇవి ఏకాంకిక. తోలుబొమ్మలాట, కథాకథనం, మూకాభినయం, ప్రాంతీయ, జానపద కళారూపాలు కావచ్చు.
- ప్రాణులకు జీవులు మరియు వాటి పరసరాలు, వాతావరణం మరియు జంతువులను వాతావరణానికి అనుకరణాలు, గిరిజన తెగలు వంటి వివిధ భాగాలకు సంబంధించిన అనుసంధానాల ప్రకారం ఈ దృశ్యాలకు సంబంధించిన ప్రశ్నల ద్వారా సౌకర్యకర్త చర్చకు నాయకత్వం వహిస్తారు. సంచార జాతులు మరియు ప్రత్యేకగుర్తింపు గల సమూహాలు మొదలైన వాటి గురించి జ్ఞానాన్ని పొందుతారు. జ్ఞానాత్మకరంగం అభివృద్ధి చెందుతుంది.

## జట్టు కృత్యం

## దృశ్యం-1 : సమూహం-1

ఒక పెద్ద సరస్సులో అనేక నీటి మొక్కలు, జంతువులు నివసిస్తున్నాయి. సరస్సులోని నీరు పరిశుభ్రంగా, నీలం రంగులో ఉండేది కమలం, వాటర్ లిల్లీ లాంటి పొడవైన కాండం కల్గిన మొక్కలు సరస్సులో పెరిగాయి. మునిగిపోయిన హై డ్రిల్లా మొక్క మరియు వాలిస్నేరియా (టేప్‌గర్ర్గి) అందంగా కదుల్తున్నాయి

ఉపరితలం మీద సున్నితంగా తేలియాడే డక్వీడ్ మరియు వాటక్ హైసింత్స్ ఉన్నాయి. మైక్రోస్కోపిక్ ఆల్గే, నీటికి ఆకుపచ్చ రంగుని ఇచ్చింది. చిన్న చేపలు అన్నీ కలిసి అకస్మాత్తుగా పురుగులతో పోరాటం చేస్తున్నాయి సరస్సులోని పెద్ద చేపలు, కీటకాలు జనాభాను అదుపులో ఉంచాయి. తాబేళ్ళు తమ ఆహారం కోసం వెదుకుతున్నాయి. హెరాన్లు తమ ఆహారం కొరకు మోకాలు లోతు నీళ్ళలో నిలబడి వేటాడుతున్నాయి. ఒక జత కింగ్ ఫిషర్లు తమ  ఆహారం కోసం సరస్సు ఒడ్డున ఉన్న చెట్టు కొమ్మపై కూర్చుని నీటిలో దూకటానికి సిద్ధంగా ఉన్నాయి. కప్పలు సరస్సులో వెలుపలికి, నీటిలోకి దూకుతున్నాయి. ఇవన్నీ దూకటానికి, నివసించడానికి సరస్సు ప్రాంతం ఒక ఆవాసంగా ఉంది దీనిలో ప్రతి జీవికి ఆహారం ఆవాసం / ఆశ్రయం, రక్షణ లభిస్తోంది. చిరుకప్పలకు ఆహారం నీటిపాచి మీద దొరుకుతోంది. పునరుత్పత్తి కోసం ప్రతిజీవికి తోడు దొరుకుతోంది.

## దృశ్యం-2 : సమూహం-2

రెండు చేపలు మరియు కప్ప మంచి స్నేహితులు వారు. ముగ్గురు ఆటలు ఆడతారు. కొన్నిసార్లు ప్రస్తుత వార్తలను చర్చిస్తారు. కప్పల కంటే చేపలు తెలివైనవి, చురుకైనవి. అందులో ఒక చేప శత్రువును గమనించడం మరియు శత్రువు బారి నుండి తప్పించుకోవడానికి అర్థవంతంగా తనకు వంద ఉపాయాలు తెలుసునని డాంబికాలు / ప్రగల్భాలు పలుకుతుంది. కప్పదాని ముఖంలో గందరగోళ రూపంలో కళ్ళు, రెప్పలు మూస్తుంది, తెరుస్తుంది అది కొన్ని ఉపాయాల గురించి మాత్రమే ఆలోచించగలదు. అయినప్పటికీ, ముగ్గురు ప్రతిరోజు కలుస్తున్నారు. ఆ సరస్సులో పెద్ద పెద్ద తామరు ఆకులు మనోహరంగా వికసిస్తూ నయనానందకరంగా ఉన్నాయి. సరస్సులోని జీవులన్నీ తమ పూర్వీకుల వీర గాథలను ఒకరి కొకరు చెబుతున్న పరిస్థితి సరస్సు ప్రాంతంలో కల్పిస్తోంది.

## దృశ్యం-3 : సమూహం-3

ఒక సాయం సమయం ... సూర్యుడు అస్తమించే వేళ కొంతమంది మత్స్యకారులు సరస్సు దగ్గరకు చేరుకున్నారు. వారిలో వయసులో పెద్ద వాడైన జాలరి "ఈ సరస్సు చేపలు మరియు రొయ్యలతో నిండి ఉంది. "మనం తెల్లవారుజామునే ఇక్కడికి చేరుకొని వాటిని పట్టుకోవాలి" అన్నాడు "మంచి ఆలోచన" అని మరో జాలరి ఇతర జాలర్లతో మెరుస్తున్న కళ్ళతో చెప్పాడు. తర్వాత వారిద్దరూ దూరంగా వెళ్ళిపోయారు.

## దృశ్యం-4 : సమూహం-4

ఒక్క క్షణం ముగ్గురు స్నేహితులు మౌనం వహించారు. అప్పుడు కప్ప దాని తెలివితో "మీరు విన్నారా? మనం ఇప్పుడు ఏమి చేయాలి? సరస్సులో ఉండాలా? వద్దా? ఇప్పుడేమి చేయాలి? రేపు ఉదయాన్నే వారు తమ వలలతో ఇక్కడికి వస్తారు? అని భయంతో అది కిందికి పైకి దూకడం ప్రారంభించింది. అనేక ఉపాయాలు తెలిసిన చేప బిగ్గరగా నవ్వడం ప్రారంభించింది. కప్పను శాంతింపజేయడానికి ప్రయత్నించింది 'భయపడవద్దు' మనం ఎందుకు పారిపోవాలని? నాకు చాల ఉపాయాలు తెలుసు. తప్పించుకోవడానికి అనేక దారులు ఉన్నాయి. అవన్నీ నాకు తెలుసు. నేను నిన్ను కూడ రక్షిస్తాను. "భయపడవద్దు గాలి మరియు సూర్య కిరణాలు కూడ ప్రవేశించలేని చోటికి నువ్వు చేరుకోగలవు".

"నీవు నీ ఇంటిని విడిచి వెళ్ళిపోవలసిన అవసరం లేదు"అని ఇతర చేపలు చెప్పినాకూడ కప్పకు భయం తగ్గలేదు. నా తెలివితేటలతో నిన్ను రక్షిస్తాను ఇల్లుఇల్లే "స్వర్గం కంటే గొప్పది" అని చెప్పాయి.

## దృశ్యం-5 : సమూహం-5

కానీ కప్పకు సందేహాలు / అనుమానాలు అలాగే ఉన్నా అది తిరిగి దాని ప్రశాంతతను పొందింది "ఓనా మిత్రులారా వినండి. ప్రస్తుతం నేను చేపలు పట్టే జాలరుల వలలో చిక్కుకోకుండా తప్పించుకోవడానికి ఒకే ఒక ఉపాయాన్ని ఉపయోగించాలని అనుకుంటున్నాను. కాబట్టి నేను నా భార్యతో బయలుదేరుతున్నాను" అని కప్ప చెప్పింది కప్ప దాని భార్య సరస్సు నుండి పక్కనున్న చెరువులోకి గంతు లేసుకుంటూ వెళ్ళిపోయాయి. కప్పలు వెళ్ళిపోతుంటే చూస్తూ ఉన్న చేపలు తలలు అడ్డంగా ఊపుతూ తెలివి తక్కువ మూర్ఖులు వారు నిజంగా వెళ్ళాల్సిన అవసరం లేదు" అని నవ్వుకున్నాయి. చేపల మాటలలో భావాన్ని మీరు గ్రహించే ఉండాలి.

## దృశ్యం-6 : సమూహం-6

మరుసటి దినం తెల్లవారు జామునే జాలరులు (Fisher men) సరస్సు వద్దకు వచ్చి వలలు వేశారు. వారు చేపలు, తాబేళ్ళు, పీతలు మరియు కప్పలను పట్టుకున్నారు. సూర్యస్తమయం సమయాన పట్టుకొన్న వాటిని తమలో తెచ్చుకున్న బుట్టలలో నింపుకుని గ్రామానికి తిరిగి వెళ్ళారు.

## దృశ్యం-7 : సమూహం-7

తిరిగి వెళ్ళే సందర్భంగా జాలర్లు కప్ప, కప్ప భార్య నివసిస్తున్న చెరువు పక్కన వెళ్తుండగా కప్ప వారిని చూసింది. జాలరుల వీపుకు తగిలించుకున్న క్యాన్‌లను / బుట్టలను గమనించి వారు తన ప్రాణ స్నేహితులను తీసుకెళ్తున్నారని బాధపడుతూ మగ కప్ప ఆడకప్ప వైపు తిరిగి తన వేలును చూపిస్తూ "ఇదిగో చూడు! నా స్నేహితులు ఎలా ఉన్నారో! వారు తర్వాత ఏమవుతారో తలచుకుంటే నాకు బాధ, భయం కలుగుతున్నాయి. తరువాత నా మిత్రులు వేపుడు పాత్ర (fry pan) లో ఉంటారో, కూరలో ఉంటారో లేదా తయారీలో ఉంటారో?" అని కప్ప అంటే, అతని భార్య అతని వైపు తిరిగి, "మనం మన పాత ఇంటికి తిరిగి వెళ్ళితే మంచిది కాదా? జాలరులు కొంతకాలం మన సరస్సులో (పాత ఇంటిలో) వలలు వేయరుకదా! అని చెప్పగా ఆడ కప్ప చెప్పిన మాటలలోని అంతరార్థాన్ని గ్రహించి మగ కప్ప అలా చేయడానికి అంగీకరించింది.

## దృశ్యం-8 : సమూహం-8

కప్ప దంపతులు బయటకు దూకి పాత ఇంట్లోకి (సరస్సులోకి) ప్రవేశించారు. పాత సరస్సులో రెండు చేపలను చూసిన కప్ప దంపతులు ఆశ్చర్యంతో కూడిన షాక్‌కు గురయ్యారు. వారు ఊహించినట్లుగా ఎవరో ఒకరి పళ్ళెంలో ఆహారంగా మారి పోయి ఉంటాయని భావించిన కప్పకు అతని భార్యకు ఆ రెండు ఆ రెండు చేపలను అక్కడ చూసేసరికి కప్పకు అతని భార్యకు పూర్తి సంతోషంతో కూడిన ఆశ్చర్యం కలిగింది. వారు ఆ చేపలను "మీరు ఎలా తప్పించుకొన్నారు" అని కుతూహలంతో ప్రశ్నించాయి. అప్పుడు ఆ చేపలు ఈ

కింది యుగళగీతం కులిసి పాడాయి.

"మేము మా బలహీనతను గుర్తిస్తాం
మేము మా బలాన్ని అనుకూలంగా మార్చుకుంటాం
మా మనుగడను కాపాడుకోవడానికి
మేం చాల దూరం వెళతాం"

## అభ్యసనంగా మూల్యాంకనం :

పై నాటకాన్ని ప్రదర్శిస్తున్న సమయంలో సౌకర్యకర్తలు (ఫెసిలిటేటర్లు) అక్కడ పాల్గొనే వారి చొరవను, సంభాషణ, హావభావ నైపుణ్యాలను, సహకార గుణాన్ని, అవగాహనను ఆలోచనల లోని స్పష్టతను, విషయాలను ప్రదర్శించడంలో సృజనాత్మకతను, వాటికి అనుగుణంగా విషయాలను కల్పడం మరియు వాటి విషయాలను తదనుగుణంగా అభివృద్ధి చేయడం, వనరుల వినియోగం మొదలైనవాటి నన్నింటినీ సౌకర్యకర్త పరిశీలించి మదింపు, మూల్యాంకనం చేయవచ్చు.

## చర్చ కోసం ప్రశ్నలు

వివిధ అధ్యయన విషయాలపై చర్చ కోసం ఈ దిగువ ప్రశ్నలను ఉపయోగించవచ్చు.

1. సరస్సులో కనిపించే ఆహార గొలుసును గురించి తెలపండి.
2. డక్వీడ్ మరియు నీటి హైసింత్ అనే మొక్కలు నీటి ఉపరితలంపై తేలుతాయి వాటికి వేర్లు/ మూలాలు ఉన్నాయా? అవి పోషకాలను ఎలా గ్రహిస్తాయి?
3. ప్రజలు నివసించడానికి స్థలాన్ని ఎలా ఎంపిక చేసుకుంటారు?
4. మారుతున్న వాతావరణం మానవుడి జీవనశైలిని ఎలా ప్రభావితం చేసింది?
5. ఏ ఉపాయాలు ఉపయోగించి రెండు చేపలు శత్రువుల కంటబడకుండా తప్పించుకున్నాయి?
6. మనం ఇలాంటి ఉపాయాలను జీవుల లక్షణాలుగా పరిగణిస్తే అవి తమ నివాస స్థానంలో భద్రంగా జీవించడానికి అవకాశం కల్పిస్తాయా?
7. మీరు ఎప్పుడైనా చేపలు పట్టారా? ఎవరైనా చేపలు పడుతుంటే చూశారా? చేపలు పట్టడానికి ఉపయోగించే సంప్రదాయ సామాగ్రి మరియు పరికరాలు ఏవి?

**గమనిక :** ఆధునికాలంలో యంత్రాల ద్వారా చేపలు పట్టే విధానాల పై కూడ చర్చిస్తే బాగుంటుంది.

8. చేపలు పట్టడం అనేది భారీ స్థాయిలో లేదా వాణిజ్యస్థాయిలో ఎలా జరుగుతుంది?
9. "ఇంటిని ఏ స్వర్గంతోనూ పోల్చలేము" ఈ వాక్యంలో మీరు ఏకీభవిస్తారా? ఇంటిలోని భౌతిక సౌకర్యాలు కాకుండా ఇంటిని ప్రత్యేకంగా చేసే ఇతర సౌకర్యాలు ఏమిటి?

10. సరస్సును వదలివెళ్ళాలని కప్పలు త్వరగా నిర్ణయం తీసుకోవటానికి సహాయపడిన కప్పలలో గల సర్దుబాటు చేసుకొనగలిగే రెండు లక్షణాలను తెలపండి.

11. పూర్వకాలంలో సమాచార మార్పిడి వనరులు ఏమిటి?

12. ఈ కథలోని నీతి ఏమిటి?

13. పాత ఇంటికే మళ్ళీ వెళ్దామని కప్ప భార్య భర్తకు తెలివవైన సూచన ఇచ్చిందని మీరు భావిస్తున్నారా? ఎందుకు? కారణాలు వివరించండి

14. కీలక నిర్ణయాలు తీసుకునే సందర్భంగా మీరు పాటించే సోపానాలు ఏవి?

**సూచనలు :**

1. మీకు ఏమికావాలో తెలుసుకోండి?
2. సమస్యను అర్థం చేసుకోండి?
3. ఎంపికలను బాగా పరిశీలించండి?
4. ఉత్తమ ఎంపికలను ఎంచుకోండి?

15. ఒక జీవి జనాభా క్షీణిస్తే లేదా విపరీతంగా పెరిగితే ఏం జరుగుతుంది?

(ఆహార గొలుసుకు భంగం కలుగవచ్చు. జీవ సంబంధమైన అంతరాయానికి దారి తీయవచ్చు)

16. సుస్థిర జీవ వైవిధ్యం అంటే ఏమిటి? (Sustainable Bio-diversity)

సూచనలు : జీవ వైవిధ్యం పరిరక్షించడంలో వ్యక్తులుగా మన పాత్ర ఏమిటి?

1.

2.

17. చేపలు నీటిలో ఈదడానికి సహాయపడే అనుకూల లక్షణాలు వివరించండి.

18. చేపలు నీటిలో శ్వాసించడానికి ఉన్న అనుకూల లక్షణాలు వివరించండి.

19. కప్ప శత్రువు నుండి రక్షించుకోవడానికి దాని మనసులో ఉన్న ఉపాయాలు తెలపండి.

20. కప్పలను ఉభయచరాలు అని ఎందుకు పిలుస్తారు?

21. వాటికి ఒకే రకమైన పూర్వీకులు ఉన్నట్లు ఎందుకు చెప్పారు? ఒకే రకమైన పూర్వీకులు ఉన్నట్లుగా ఏ ఆధారంతో మీరు నిరూపించగలరు?

22. మన దేశంలో విపత్తులు రాక ముందే వాటిని నివారించే ప్రదేశాల గురించి మీకు తెలుసా? దూరదృష్టితో ఆస్తి నష్టం, ప్రాణనష్టం తగ్గించటానికి వారు తీసుకునే చర్యలు వివరించండి చర్చించండి.

23. మీరు ఏదైనా విపత్తు సంభవించే ప్రాంతంలో నివసిస్తున్నారా? మీ ఇంట్లో మీరు ముందుస్తుగా విపత్తు నివారణ ఏర్పాట్లు ఏమి చేశారు? స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

పై ప్రశ్నల ద్వారా అభ్యసన ఫలితాల విభాగంలో పేర్కొన్న సామాన్యశాస్త్ర భావనలు మరియు సామర్థ్యాలను అర్థం చేసుకోవడానికి ఒక అవకాశం కల్గుతుంది.

## కృత్యం

- ఉపాధ్యాయుడు పై తెలిపిన సూచనలు చర్చకు అవకాశం కల్పించే మరొక జానపద కథను లేదా జానపదాన్ని చేర్చవచ్చు. కొన్ని శాస్త్రీయ వాస్తవాలను చేర్చడానికి దీనిని సవరించవచ్చు స్థానిక / ప్రాంతీయ భాషలోని కథలను కూడ ఎంచుకోవచ్చు.
- పాఠ్యపుస్తకం నుండి కథలను ఎంచుకొని కూడ కృత్యం నిర్వహించవచ్చు.

**గమనిక :** సెషన్స్ 3,4 మరియు 5 లను సామర్థ్యం పెంపొందించే కార్యక్రమంలో సెషన్ 1 మరియు 2 గా కూడ నిర్వహించవచ్చు.

**హిందీ, తరగతి : 8 పాఠం ఎన్‌సిఇఆర్‌టి (వసంత భాగ్ -3) చాప్టర్ 16, పానీ కీ కహానీ.**

## కళాకృత్యం యొక్క రూపం

## రోల్ ప్లే లేదా నుక్కర్ నాటక్

## (పాత్ర పోషణ లేదా వీధి నాటకం)

సమయం : 2 గంటలు

ఇక్కడ ప్రతిపాదించిన కృత్యాలు తుదిఫలితంగా కాకుండా అభ్యసన ప్రక్రియగా నిర్వహించాల్సిన అవసరం ఉందని గమనించాలి.

### వివిధ / విభిన్న శిక్షణా ఫలితాలను వివరిస్తుంది

- పర్యావరణం యొక్క విభిన్న విభాగాలను మరియు వాటి మధ్య పరస్పర సంబంధాన్ని వివరించుట.
- గాలి, నీరు, శక్తి, వృక్షజాలం మరియు జంతుజాలం వంటిసహజ వనరుల పరిరక్షించాల్సిన అవసరం గురించి సున్నితత్వం (sensitivity) కలిగి ఉండాలని తెలియజేయుట.
- నీరు, నేల, అడవి వంటి సహజ వనరులను సమంగా, వ్యాయంగా వినియోగించడాన్ని సమర్థిస్తుంది

**గమనిక :** ప్రతి అభ్యసన ఫలితం గురించి ఒక చిన్న నాటకం లేదా వీధి నాటకం (నుక్కర్ నాటక్) విడిగా ప్రదర్శించవచ్చని ఇక్కడ పేర్కొనడం విశేషం అదేవిధంగా రెండు లేదా అంత కంటే ఎక్కువ అభ్యసన ఫలితాలను ఒకే కృత్యం ద్వారా ప్రదర్శించవచ్చు ఇది ప్రదర్శించే నాటిక సమయ పరిమితికి లోబడి ఉంటుంది.

## అలంకరణ దుస్తులు మరియు సంగీత సామగ్రి

స్క్రిప్ట్ ఇతివృత్తానికి తగిన విధంగా కుర్తా, పైజమా, దోతి, గాంధీటోపి, దుపట్టాలు, తలపాగాలు (టర్బైన్లు) ఫ్యాంట్, షర్ట్ స్థానికంగా లభించే సంగీత వాయిద్యాలైన డోలక్, మంజీరా, డ్రమ్ము మొ॥నవి. కళ అనుసంధానిత అభ్యసన కృత్యాలకు ప్రణాళిక రచించేటప్పుడు స్థానికంగా ఉన్న / లభించే కళాసామగ్రికి ప్రాధాన్యత ఇవ్వాలి.

- సెషన్ – 1 లో ఇచ్చిన విధంగా దృశ్య కళా సామాగ్రి (Visual art material)
- కృత్యం అవసరానికి అనుగుణంగా నేపథ్య సంగీతం కోసం ICT వినియోగం.

**కృత్యాలు (Activities)**

### సోపానం-1 (1వ దశ)

సౌకర్యకర్త (ఫెసిలిటేటర్) తరగతి గదిలో మేథోమథనం (Brain Storming) సెషన్ నిర్వహించాలి. దీనిలో అభ్యాసకులకు థియేటర్ గురించి వివరించాలి. ఏదైనా ఒక ముఖ్యమైన సామాజిక అంశం లేదా సామాజిక సమస్య దానికి అవసరమైన పరిష్కారం కోసం అవసరమైన చర్యలు, సోపానాలతో కృత్యం (Activity) రోల్‌ప్లే లేదా వీధినాటకం (నుక్కర్ నాటక్) ద్వారా అభినయం, నాటకీకరణ చేయడం గురించి సౌకరర్యకర్త (ఫెసిలిటేటర్) ఒక చిన్న కథనం గురించి చెప్పవచ్చు. విద్యార్థులను 6-8 మంది సభ్యులతో కూడిన చిన్న సమూహాలుగా విభజించాలి. ప్రతి సమూహం కృత్యంలోని భావన / సమస్యలను అర్థం చేసుకోవడానికి అధ్యాయాన్ని జాగ్రత్తగా చదవమని చెప్పాలి. ఇతివృత్తం నుండి ఏమి నేర్చుకున్నారో అందులోని అంతర్లీనంగా ఉన్న సందేశాన్ని గురించి జట్టు ప్రదర్శించాలి.

### సోపానం:2

సౌకర్య కర్త (ఫెసిలిటేటర్)ఇతర సహచరులు మరియు విద్యార్థుల సహాయంతో సమూహ సభ్యులకు వివిధ పాత్రలను కేటాయిస్తారు. సాంఘికశాస్త్రం, తెలుగు, ఆంగ్లం మరియు సైన్స్ పాఠ్యపుస్తకాలలోని ఇతర అధ్యాయాలు ఆధారంగా రోల్‌ప్లే (పాత్రపోషణ) లేదా వీధినాటకం (నుక్కర్ నాటక్) నిర్వహణ కోసం విద్యార్థుల బృంద సభ్యులు తమ పాత్రలను మార్చుకుంటారు. ప్రతి విద్యార్థికి కనీసం ఒక్కసారైనా ఒక పాత్రను నటించే అవకాశం లభిస్తుంది. వేదికను నిర్మించడానికి చిత్రం రూపకల్పన మరియు చిన్న చిన్న సంభాషణలు రాయడానికి అవకాశం ఇవ్వాలి.

### సోపానం - 3

అధ్యాయాన్ని చదివేటప్పుడు లేదా టి.విలో ఆ పాత్రలను చూసేటప్పుడు అభ్యాసకులు వాటిని అర్థం చేసుకున్న విధంగా, సౌలభ్యకర్త (facilitator) యొక్క సహచరులు ఏదైనా పాత్రను అభ్యాసకుల ముందు ప్రదర్శించవచ్చు. సమాన లక్షణాలు గల సామాన్య పాత్రల ఆధారంగా ఒక లఘుచిత్రం (short movie)

ద్వారా ఈ పాత్రల మధ్య పరస్పర సంబంధాలు ఎలా ఉంటాయో తెలుసుకోవడానికి వాటిని అభ్యాసకులకు చూపించవచ్చు. వాటిని గమనిస్తూ విద్యార్థులు సంభాషణ శైలి, వాచిక ఆంగికాభినయాలు, హావభావాలు శరీర భాష (Body language) వివిధ పాత్రలకు సంబంధించిన వాటిపై దృష్టి పెట్టడానికి సౌలభ్యకర్త (facilitator) (సమన్వయకర్త) నిరంతరం ప్రేరేపించాలి. ఎందుకంటే ఇది ప్రదర్శనను సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది.

## సోపానం:4

రోల్ ప్లే యొక్క స్క్రిప్ట్ అభ్యాసకులకు హావ భావాలు మరియు శరీర భాష గురించి కొన్ని సూచనలతో వివరించబడుతుంది. సౌకర్యకర్త అభ్యాసకులను అవసరమైన సామగ్రిని గుర్తించమని మరియు దానిని ఏర్పాటు చేయడానికి పరస్పర సహకారాన్ని దుస్తులు వంటివి అడుగుతారు. స్క్రిప్ట్‌కు తగినవిధంగా అభ్యాసకులు కొన్ని బొమ్మలు మరియు చిత్రాలను (portraits) కూడ తయారుచేయవచ్చు. ఇతి వృత్తం / విషయం (థీమ్) ప్రకారం వేదిక ఏర్పాటుచేస్తారు.

## సోపానం:5

రోల్ ప్లే లేదా వీధి నాటకం (నుక్కర్ నాటక్) తుది ప్రదర్శనకు ముందు సౌలభ్యకర్త కొన్ని రిహార్సల్ సెషన్లను నిర్వహించవచ్చు. అవసరమైన అన్ని వస్తువులు మరియు రంగస్థల అలంకరణ సంబంధిత వస్తువులను కూడ ఈ సమయంలో ఉపయోగించాలి. అది వారి సహచరుల సమన్వయంతో వేదిక పై ప్రదర్శన ఇచ్చేటప్పుడు వారు సామాగ్రిని ఉపయోగించడం నేర్చుకుంటారు.

## సోపానం:6

పాత్ర పోషణ (Roll Play) లేక వీధి నాటకాన్ని (నుక్కర్ నాటక్) విద్యార్థులు వేదికపై ప్రదర్శిస్తారు. మరియు వేదిక వెనుక ఉండి కొందరు సహకరిస్తారు. ఈ ప్రదర్శన వీడియో రికార్డింగ్ చేసి విద్యార్థులకు చూపించవచ్చు. రికార్డ్ చేసిన దానిని చూడడానికి సౌలభ్యకర్త మరియు విద్యార్థులు కలిసి కూర్చొని, కళ వివిధ అంశాలపై చర్చించవచ్చు. మరింత మెరుగుదల కోసం సూచనల నమోదు చేయవచ్చు. సమూహంలో ఎవరు ఉత్తమంగా ఉన్నారనే దానిపై విద్యార్థులను పోల్చకూడదు. దీనికి ప్రత్యామ్నాయంగా స్క్రిప్ట్ రచన, సంభాషణలు పలికే తీరు సమన్వయం మొదలగు అంశాలను మెరుగుపరచుకోవడం గురించి చర్చించాలి.

## ఇతర విషయాలతో అనుసంధానం

సమాజంలోని ఇతర సామాజిక సమస్యలను వాటిని పోలిన మరికొన్ని సమస్యలను గమనించడానికి సౌలభ్యకర్తలు అభ్యాసకులను ప్రేరేపిస్తారు. వారు ఈ విషయాలను భాషా సామర్థ్యాలతో అనుసంధానించడం నేర్చుకోవచ్చు. కళా ప్రదర్శన భాష యొక్క సమగ్రరూపం ముఖ్యంగా రోల్‌ప్లే మరియు వీధి నాటకం (నుక్కర్ నాటక్) లలో కథనం, సంభాషణలు స్క్రిప్ట్ రైటింగ్ తప్పనిసరిగా అందులో భాగమై ఉంటాయి.

## సెషన్-4

**హిందీ (వసంత్ భాగ్ - 1, తరగతి - 6, పాఠం - 2) 'బాల్యం' అభ్యసన ఫలితాలు :**

- వివిధ రకాలైన ధ్వనులు (గంట, పక్షి, అడవికి సంబంధించిన ధ్వనులు మొదలగు వాటిని వినే అనుభవం మౌఖిక భాషలో చెప్పడం జరగాలి)
- విన్న చూసిన విషయాలు - స్థానిక సామాజిక సంఘటనలు కార్యక్రమాల వంటి కార్యాచరణ గురించి స్వేచ్ఛగా మాట్లాడగలగాలి.
- తన భాష కంటే భిన్నమైన భాష, సందర్భం, ఆహార అలవాట్లు కట్టుబొట్లు వంటి వైరుధ్యాల గురించి స్వేచ్ఛగా మాట్లాడ గలగాలి.
- వివిధ సాహిత్య ప్రక్రియలలోని భాషకు తగిన ఉచ్చారణ, లయ, హావభావాలతో ధారాళంగా చదవగలగాలి.
- భాష వివిధ ప్రక్రియలను అర్థం చేసుకొని ప్రశంసించగలగాలి.

### సమకూర్చవలసిన అభ్యసన సామగ్రి

కాగితాలు (పేపర్ కట్) వస్త్రాలు (పాతవి / కొత్తవి) స్కెచ్ పెన్ను, (డమ్ము, గడియారం, డమరుకం, కార్ట్‌బోర్డ్, క్రేయాన్, బంక (గ్లూ) యూట్యూబ్ ఛానెల్ మరియు రిఫరెన్స్ పుస్తకాలు మొదలగునవి.

## కృత్యం-1

కళ్ళు మూసుకోండి - శబ్దాలు వినండి. విద్యార్థులను కళ్ళు మూసుకొని శబ్దాలు వినటానికి ఐదునిముషాలు కృత్యాన్ని నిర్వహించండి. దీనిలో ఫ్యాన్ ధ్వని గంట శబ్దం, గాలి వీచుట, పక్షుల అరుపులు, చెట్లు - ఆకుల ధ్వని సంగీత ధ్వని మొదలగు అనేక ధ్వనుల అనుభవాలను శిక్షణార్థులకు సొంత మాటలతో వివరించమని అడగండి. సమీక్ష శక్తి, ఊహాశక్తి, సున్నితత్త్వం వినేశక్తి అభివృద్ధి చెందుతుంది దానితో పాటు మౌఖికంగా వ్యక్తీరించే కళాసామర్థ్యం / కళా నైపుణ్యం అభివృద్ధి చెందుతుంది.

## కృత్యం - 2

బాల్యానికి సంబంధించి అభినయం, గానం హావభావాలను సమూహాలలో (గ్రూపులతో) చేయించండి. బాల గేయాలతో (అభినయ గేయాలు) వారి ఆసక్తి ఉత్సుకత పెరుగుతుంది. వారు నూతన జ్ఞానం కొరకు సంసిద్ధులౌతారు. దీనిద్వారా వర్ణమాల, ఉచ్చారణ ధ్వని / స్వరం హెచ్చుతగ్గులు మరియు లయ, శృతి ద్వారా సంగీతం మరియు అభినయం వంటి కళలు సమైక్యంగా అభివృద్ధి చెందుతాయి.

- పిల్లల మనస్సులో నిజాయితీ
- చిన్నపిల్లవాడిని తెలిసి మాకు ...
- రండి పిల్లలు మీకు నేర్పుదాం

ఈ విధమైన పాటల తర్వాత బాల్యానికి సంబంధించిన బాలగేయాలు (మిగిలిన ప్రాంతీయ భాషలవి) తీసుకుని పిల్లలకు బాల్య అనుభవాలను జోడించవచ్చు. ఇది అభ్యసనాన్ని ఆసక్తికరంగా ఆనందదాయక అనుభవంగా మారుస్తుంది.

## కృత్యం-3

'బాల్యం' పాఠాన్ని తగిన ఉచ్చారణ, ధ్వని, హావభావాలు మరియు లయబద్ధంగా చదవాలి. ఉపాధ్యాయుని పఠనం తర్వాత విద్యార్థులతో కూడ చదివించవచ్చు. వారి బాల్య స్మృతుల ఆధారంగా ప్రశ్నల ద్వారా చర్చ జరుపవచ్చు. ఉదాహరణకు :

- ఈ పాఠంలోని విషయానికి మీ బాల్య సంఘటనలకు తేడాలు చెప్పండి.
- ఏయే అంశాలు సమానంగా ఉన్నాయి?
- మీకు ఏ అంశాలు కొత్తగా అనిపించాయి?
- ఈ రకమైన ప్రశ్నలను సమూహంలో చర్చించి చార్ట్ మీద బొమ్మల ద్వారా కూడ ప్రదర్శించవచ్చు. (ఈ కృత్యంలో భాషాశైలి, వ్యక్తీకరణ, కొత్తపదాలు, వ్యాకరణ నియమాలు మొదలగు వాటి చర్చ, పాఠం, బొమ్మ గ్రాఫిక్స్‌ను ఉపయోగించి చార్ట్‌లో రాయవచ్చు.

## కృత్యం-4

'బాల్యం' పాఠంలో రచయిత్రి తన ప్రస్తుత వయసును గుర్తుచేసింది. విద్యార్థులను జట్లుగా విభజించి తల్లి వైపు మరియు తండ్రి వైపు రక్త సంబంధీకుల వంశవృక్ష చార్ట్ తయారుచేయించాలి. ఇక్కడ ఏ రంగం యొక్క వారసత్వ కళలు ఉన్నాయో వాటి బొమ్మలు కూడ తయారుచేయమని చెప్పవచ్చు (ఉదా : వర్లీ, కొండప్రాంత పిథోరా, గోంకు, భల్లు, మధుబని మొదలైనవి) ఈ కార్యక్రమంలో రంగుల కాగితాలతో కొలాజ్ కూడ తయారు చేయవచ్చు. ఈ కృత్యంలో విజ్ఞానశాస్త్రం, జీవశాస్త్రం, సబ్జెక్టులో భాషతో పాటు కళలను కూడ నేర్పించవచ్చు.

## కృత్యం-5

'బాల్యం' పాఠంలో బాల్యానికి సంబంధించిన వివిధ దశలతోపాటు విద్యార్థులు తమ అనుభవాలను పోల్చుకుంటారు. దీనిని జట్టు పనిగా చేయవచ్చు. బాల్యంలో సంప్రదాయ వారసత్వ ఆహారం, పండ్లు, శుద్ధి చేసిన పదార్థాలు మొదలగు వాటిలో ప్రస్తుతం తింటున్న పదార్థాలతో జోడించివాటి బొమ్మలను తయారుచేయండి. రచయిత్రి ధరించిన సూచించిన దుస్తులతో ప్రస్తుతం ధరించే దుస్తులను కలిపి సామ్యభేదాలు తెలుసుకోండి. వాటి సంకలనం చార్ట్ (బొమ్మలు లేదా వస్త్రముల) తయారుచేయండి. రచయిత్రి పేర్కొన్న స్థలాల చిత్రాలను పోల్చి ICT ని ఉపయోగించి డిజిటల్ చార్టు తయారు చేయండి. ఈ కృత్యాల ద్వారా వస్త్రధారణ, కట్టుబాట్లు, చారిత్రక ఆధారాలు మరియు ఆహారం మొదలైన విషయాలతో పాటు మంచి బోధన మరియు విలువలను తెలుసుకుంటూ కళలతో సమ్మిళితం చేసి వివరించవచ్చు.

**మూల్యాంకనం / మదింపు (Assessment)**

నిరంతర సమగ్ర మూల్యాంకనం జరుగుతుంది. ఉపాధ్యాయుల నోట్స్, శీర్షికలు (రూబ్రిక్స్) చర్చ, ప్రశ్నోత్తరాలు మొదలగు వాటి ద్వారా మూల్యాంకనం / మదింపు చేయండి.

## సెషన్-5

## (మ్యూజిక్ (సంగీతం) లయ (రిథమ్) బొమ్మలు వేయుట (డ్రాయింగ్)

తరగతి : 7, విషయం : హిందీ (వసంత భాగ్ - 3)

చాప్టర్ - 16, 'చోర్ అవుర్ బార్ఖా'

చాప్టర్ -05 థోడి దార్తి పావూన్

### కృత్యం

దృశ్య, ప్రదర్శన కళలు (Visual and Performing arts)

**7వ తరగతి పాఠ్యపుస్తకం చూసినప్పుడు ఈ పాఠాలు ఉన్నాయని గమనించవచ్చు.**

- హిందీ - "చోర్ అవుర్ బార్ఖా" - బసంత్ పార్ట్ 2
- హిందీ - "లోడి ధర్తీ పావూన్" దుర్వా పార్ట్ 2

దీని తర్వాత పరిసరాల విజ్ఞానం, సాంఘికశాస్త్రాలలోని చాప్టర్ - 4 (గాలి) 5 (నీరు) 8 (మానవ పర్యావరణ పరస్పర చర్యలు) తో మిళితం / అనుసంధానం చేయవచ్చు.

కింది కళా కృత్యాలు ఒకదానితో ఒకటి అంతఃసంబంధం (Inter disciplinary) కలిగి ఉండి నిజ జీవితానికి అనుసంధానించబడి ఉన్నాయి.

**సౌలభ్యకర్తకు (Facilitator) గమనిక :** ఈ కింది 4 కృత్యాలు స్వతంత్రంగా ఉంటాయి "ఛోర్ అవుర్ బర్ఖా" "తోడా ధర్తి పావూన్" అనే రెండు పద్యాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు.

### విద్యార్థులు సాధించాల్సిన అభ్యసన ఫలితాలు

అభ్యాసకులు పాఠాల నుండి (పుస్తకాలు లేదా ఇతర వనరుల నుండి) కుతూహలం రేకెత్తించే ప్రశ్నలు అడుగుతాడు. ప్రతి స్పందిస్తాడు కూడా. విమర్శనాత్మకంగా ఆలోచిస్తూ, సంఘటనలు, ఆలోచనలు, ఇతి వృత్తాలను పోలుస్తూ భేదాలు తెలుపుతూ వాటిని జీవితానికి అనుసంధానించి సృజనాత్మకమైన ఆలోచనలను అందిస్తారు.

### కావలసిన సామాగ్రి

పేపర్ మరియు పెన్సిల్, కత్తెర, జిగురు, చార్టుపేపర్లు, క్రేయాను పాత వార్తా పత్రికలు / పత్రికలు

స్కెచ్ పెన్నులు, డబుల్ జైడెడ్ టేపు సాధారణమైన సంగీతం సృష్టించడానికి డప్లీ లేక మంజిదాస్ (కళ ఆధారిత కృత్యాలకు ప్రణాళిక రచించే సందర్భంగా స్థానిక నిర్దిష్ట వస్తువులకు ప్రాధాన్యత ఇవ్వమని సిఫార్సు చేయబడింది.

## బోధన వ్యూహాలు (పెడగాజికల్ స్ట్రాటజీస్)

### కృత్యం -1 (సమయం1 గంట) (ఎస్.ఆర్.జి.కోసం)

రాష్ట్ర విషయ నిపుణుల కొరకు (State Resource Persons) ఉదయపు వేళ / ప్రాతఃకాల సమయాన పక్షుల కిలకిలా రావాలను గుర్తు చేసుకోవడం, అనుభూతి చెందడం (Ice breaking activity).

శిక్షణార్థులందరూ లేచి నిలబడి "పిచ్చుకల శబ్దాన్ని" సృష్టించడంలో అంటే రాష్ట్ర విషయ నిపుణులైన మిమ్మల్ని అనుకరించమని చెప్పండి. ప్రదర్శన ద్వారా పద్ధతిని ఇలా వివరించండి.

మీ అరచేతిని ముద్దుపెట్టుకునేటప్పుడు పెద్ద శబ్దం చేయండి కళ్ళు మూసుకొని చేస్తూనే ఉండండి మూడు నిమిషాలు కొనసాగించండి. తదుపరి ప్రశ్న మేధోమథనం (బెయిన్ స్టార్మింగ్) పద్ధతిలో ఉండవచ్చు.

- మీకు ఎలాంటి భావన కలిగింది? ఏమనిపించింది?
- ఈ శబ్దం మీకు ఏమైనా గుర్తు చేసిందా?
- ఈ శబ్దం ప్రతిరోజూ ఏ సమయంలో వినిపిస్తుంది?

ఈ అనుభవం సౌలభ్యకర్త / విషయ నిపుణులు మరిన్ని నిర్దిష్ట ప్రశ్నల ద్వారా సంభాషణను ప్రారంభించడానికి దారితీస్తుంది.

- మీలో ఎంతమంది ఉదయాన్నే మేల్కొనడానికి ఇష్టపడతారు?
- వర్షం కురిసే రోజున మీ భావాలు ఎలా ఉంటాయి?
- మీరు నిద్రలేచిన / మేల్కొన్న తరువాత సాధారణంగా మీ చుట్టూ ఏమి గమనిస్తారు?
- చిన్నతనంలోని జ్ఞాపకాలు ఇప్పటి అనుభవాలతో ఎలా భిన్నంగా ఉన్నాయి?

## ((గ్రూపు) సమూహ కృత్యాలు

**దశ : 1** శిక్షణార్థులను / పాల్గొనే వారిని ముమ్మందు చర్చల కోసం జట్లుగా విభజించాలి. వారు తమలో తాము చర్చించుకొని వారి ఉదయపు ఆలోచనలు / ప్రాతఃకాల ఆలోచనలు, భావాలు / బాల్య స్మృతులకు చెందిన ఆలోచనలు, భావాలు బాగా ఇష్టపడే రీతిలో చర్చించవచ్చు. అది మైమ్ / రోల్ ప్లే / స్కిట్ / కథ చెప్పడం సంగీతం ద్వారా మరియు ప్రదర్శన లేక పెయింటింగ్ / చిత్రించడం ఏదైనా ఇలాంటి కళాకృత్యం గురించి జట్లలోని వారందరూ చురుకుగా పాల్గొనే విధంగా ఏ రూపంలోనైనా ఉండవచ్చు.

**దశ : 2** శిక్షణార్థులు సంసిద్ధులైన తర్వాత వారి ప్రదర్శన ప్రజెంటేషన్ల కొరకు ఒకరి తర్వాత ఒకరిని పిలవాలి. సామర్థ్యాధారిత అభ్యసనం కోసం ఇతర గ్రూపుల పరిశీలనలను ప్రోత్సహించండి. ఈ ప్రదర్శన ప్రాతఃకాల వాతావరణంతో పాల్గొనే వాళ్ళను / అనుసంధానిస్తుంది (చోర్ ఔర్ బర్కా పద్య నేపథ్యం).

**దశ : 3** దీని ద్వారా జట్లు ప్రదర్శన నుండి క్లూ ఆధారంగా గ్రహించి సౌలభ్యకర్త / ఉపాధ్యాయుడు పద్యంలోని విషయాన్ని కృత్యాల విషయాన్ని చర్చతో అనుసంధానం చేయవచ్చు. ఉదాహరణకు యశోద కృష్ణుడిని మేల్కొలిపినపుడు ఇలా పాడుతుంది. "జాగో బనివారే లాలానా జాగో మేరేప్యారే". మీరాబాయిగారు అనుకున్నట్లుగా అదే ప్రేమ మరియు ఆందోళనతో కలిసి ప్రతి ఒక్కరూ పద్యం పాడటానికి సంజ్ఞ చేస్తారు.

ఈ అనుభవం ఆధారంగా సౌలభ్యకర్త / ఉపాధ్యాయుడు నిర్దిష్ట పాఠ్యాంశానికి చెందిన భాషాకృత్యాలను నిర్వహించవచ్చు.

**మదింపు (Assessment) :** విషయ నిపుణులు / సౌలభ్యకర్త / ఉపాధ్యాయుడు పరిశీలన స్వీయ తోటి వారి మదింపు సమూహ ప్రదర్శన నైపుణ్యాన్ని మదింపు చేయడానికి చెక్ లిస్టును ఉపయోగించవచ్చు.

## కృత్యం - 2 (30 నిమిషాలు) (విద్యార్థుల కొరకు)

### తరువాతి పద్యం "బర్సే బావరియా సావన్‌కి"

### దశ:1

వేళ్ళతో తాకి మరియు చప్పట్లు కొట్టి వర్షం / వాన శబ్దం సృష్టించమని పిల్లలకు చెప్పండి "బర్సే బాదరియా" అని నల్లబల్లపై రాయండి. వర్షంలో పడేటప్పుడు వినిపించే వివిధ శబ్దాలను గుర్తు చేసుకుంటారు. సమాచార సాంకేతికత (ICT) ఉపయోగించి వాస్తవ వర్షం, సంగీత కారుల బృందం వీడియోను డ్రమ్స్‌తో వర్షం పడే సందర్భంలోని శబ్దాలతో వినిపించవచ్చు.

### దశ :2

వర్షం కురిసే సందర్భపు వివిధ శబ్దాలు సృష్టించడానికి రెండు సమూహాలు చేయండి. మొదటి సమూహం : వర్షపు / వాన చినుకులు ఎలా రాల్తాయో, తక్కువ వర్షం నుండి ఎక్కువ వర్షం వరకు (వాన తగ్గడం, పెరగడం, పెరగడం, తగ్గడం) ధ్వనులను సృష్టించవచ్చు. ఈ శబ్దాలను వ్యక్తీకరించడానికి పిల్లలు చేతి వేళ్ళ చేతులు కాళ్ళతో బీట్లు సృష్టించవచ్చు.

విద్యార్థులను / శిక్షణార్థులను పరిశీలించే ప్రశ్నలు ఇలా ఉండవచ్చు.

- వర్షం పడకపోతే ఏం జరుగుతుంది? 10వ తరగతిలోని నీరు (water) అనే పాఠానికి అనుసంధానిస్తారు?
- తర్వాత హిందీ పద్యం పంక్తుల నుండి నేర్చుకోవలసిన పదాలు మరియు పంక్తులను వివిధ లయల నమూనాలలో (Rethemic Models) పాడవచ్చు అప్పటికప్పుడు వారు చెప్పిన పదాల రాగం, తాళంలో పాటకు రూపం కల్పిస్తాయి.

మదింపు : ఇతరులు చేసిన ప్రదర్శనలను జాగ్రత్తగా చూడడం, వినడం పరిశీలించిన తర్వాత వ్యాఖ్యానించండి. (తోటివారి మదింపు కొరకు) ఉపాధ్యాయుడు, తోటి వారి ద్వారా జరిగే మదింపు ద్వారా అభ్యసన ఫలితాల (Learing out comes) ఆధారంగా పరిశీలనలు నమోదు (Record) చేయవచ్చు.

**కృత్యం - 3 (30 నిమిషాలు)**

పద్యం - ధీడి ధర్తీ పావూన్ - అధ్యాయం - 5, పుస్తకం దుర్వాపార్టు - 2 ఉపాధ్యాయుల స్వరంలోని మార్పులు / స్వర భేదాలను గమనిస్తూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని విషయాంశాలను పరిశీలిస్తూ సృజనాత్మక వ్యక్తీకరణ చేస్తారు. ఉపాధ్యాయుడు నాలుగు పంక్తులు చదివిన తర్వాత వాటికి అనుగుణంగా విద్యార్థులను ప్రదర్శించమని అడుగుతారు ఈ నాలుగు పంక్తుల యొక్క అనేక అంశాలను చర్చిస్తూ పిల్లలు ఈ భాషా కృత్యాలలో పాల్గొంటారు. వాటిని చిత్రీకరిస్తారు / బొమ్మలు గీస్తారు. ఇది వారికి అనుభవ పూర్వక అభ్యసనాన్ని (Expoential Learning) కలిగిస్తుంది.

**అనుసరణీయ మదింపు సూచికలు (Suggestive Assessment Indicators)**

- శాబ్దిక (Verbal) శాబ్దికేతర (Non-Verbal) భావ వ్యక్తీకరణ
- ఎంపిక చేసుకున్న భావనను అర్థం చేసుకొనుట
- వ్యక్తిగతంగా చొరవ చూపుట
- సమూహాలలో / గ్రూపులలో పనిచేయుట

**గమనిక :** ఇక్కడ కళాకృత్యాలు, ప్రక్రియలు గానే ఉపయోగించాలి. తుది ఫలితం కాదని తెలుసుకోవాలి.

**References :**


Benergjee, Shrbari, 2018 "Joy of Theatre"

Teachers hand book - Upper Primary Stage

Classes VI - VIII, NCERT, New Delhi

Benerjee Sharbari, 2018 "Sangeet Shikshak San..........sika, Teachers hand book in Music Classes VI to VIII Classes, NCERT, New Delhi.

2005 National Curriculam Frame Work, NCERT, New Delhi

2018 Learning Outcomes at the elementary stage - 2018

Sudhir Pawan 2015 Training Packages on Art Education for Primary Teachers Vol. I and II, NCERT, New Delhi.


**గమనిక :** పైన సూచించిన పుస్తకాలు ఉపాధ్యాయులు విస్తృత అధ్యయనం కొరకు పలు విషయాలు తెలుసుకోవడం కోసం ఇచ్చారు. మీ దగ్గర ఉన్న రిఫరెన్సు పుస్తకాలలో వీటిని కూడ చేర్చుకోవచ్చు.

**ప్రతిరోజు కళోత్సవం (కళావిద్య – Art Education (B.R.D.M.13)**

విద్యను / అభ్యసనాన్ని కళ ఆధారితంగా చేయడం అంటే విద్యార్థులకు కళాత్మక సామర్థ్యాలలో అభివృద్ధి చెందే విధంగా కృత్యాల ద్వారా బోధనాభ్యసన నిర్వహించడం. కళ ద్వారా విద్య నేర్చుకోవడం విద్యార్థులకు ఆనందకరంగా, ఆసక్తికరంగా అర్థవంతంగా ఉంటుంది. https : // mroer.gor.in/ 55ab 34ff8 IFCCb 4 fid 80 6025 / file / 5880928 d 472 d4ac 74d236ad5

**ఇది సంభవం (కళావిద్య –** Art Education (E.T.M -1091)

వివిధ సబ్జెక్టులతో కళలను ఏకీకృతం చేయడం వల్ల పిల్లల జ్ఞానానికి అదనపు భావనలను చేర్చుకోవడానికి అవకాశం ఇస్తుంది. ఈ విధమైన అభ్యసన ద్వారా విద్య మరియు పాఠశాలలు అభివృద్ధికి పట్టంకడతాయి.

**ఒక ఉపాధ్యాయునితో మాటామంతి (కళావిద్య)**

ఇది పిల్లల సంపూర్ణ / సమగ్రాభివృద్ధి పై సానుకూల ప్రభావం చూపుతుంది. కళ మన చుట్టూ పరిసరాలలోనే ఉంది. కాబట్టి వ్యక్తి జీవితం నుండి వేరు చేయటం సాధ్యపడదు. వ్యక్తులు తమను తాము కళల ద్వారా వ్యక్తీకరించుకోవడం స్వాభావికంగా జరుగుతుంది.

**సంజీ కళ (కళలు)** BRD-M-696) Santhikala

ఈ కృత్యంలో గ్రామీణ భారతదేశంలో చాల కాలంగా మరుగున పడిపోయిన కళ గురించి సమాచారం ఉంది. అంటే సంజీ (కళారూపం) ఆవుపేడ మరియు రంగురాయితో తయారుచేసిన ఒక కళ రాయ్‌సోనీ అనే కళాకారుడు తన ప్రదర్శనల ద్వారా తన ప్రదర్శన ద్వారా సంజీ కళల తయారీ ప్రక్రియ గురించి ప్రేక్షకులకు చెబుతాడు.

1CT NROER programme (Aug- 2014) ప్రింట్ ఆర్ట్ Stenhils (BRD.M.685) ICT NROER programme (Aug- 2014) (Print Art Stenhils) దీనిలో పిల్లల బొటనవేలు, ఆకులను ఉపయోగించి ప్రింట్ చేస్తారు. మన చుట్టూ ఉన్న వస్తువులతో ప్రాథమిక రంగులను తయారుచేయడం మరియు ఆ రంగులతో కొత్త రంగులు తయారుచేయడం.

**జర్నీ ఆఫ్ ఇండియా పెయింటింగ్ పార్ట్** 1&2 (Art and Culture) CRT BRD - M - 676, BRD - M - 77 ఇందులోని అంశాల ప్రదర్శన ద్వారా ప్రేక్షకులు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కళ మరియు చిత్ర లేఖనం ద్వారా విభిన్న కోణాలను అర్థం చేసుకోగలుగుతారు. ఇది ఒక నిపుణుడు ప్రదర్శించడం వల్ల తెలుసుకుంటారు.

**వెదురు కళ** (Bamboo art) ఈ కార్యక్రమంలో బాలభవన్‌చే వర్క్‌షాపులో పిల్లలతో వెదురుతో తయారుచేయబడిన "వెదురు కళ"

**కాగితపు కళ :** (BT.M-072) వ్యర్థమయ్యే / ఉపయోగం లేని పేపరుతో పిల్లలు బొమ్మలు తయారుచేస్తారు. ఈ కార్యక్రమంలో "కాగజ్ కా పటాకా" "పేపర్ ఫైర్ వర్క్స్" పటాకా బొమ్మల తయారీ (టాయ్ మేకింగ్) నేర్పిస్తారు. ఇది సురక్షితం పొగలేనిది కాలుష్య రహితం.

**కళాబాజ్ :** అంటే కాగితంతో చేసే శారీరక విన్యాసాల కలీ5

ఖారూపాలు, ర్యాకెట్, కుందేలు, ఫ్యాను వంటివి (BT.M-072) ఈ కార్యక్రమం ద్వారా కళలను చిన్న పిల్లలకు నేర్పించడానికి తోడ్పడుతుంది. చిత్తు కాగితాలు, పనికిరాని పేపరుతో బొమ్మలను ఎలా తయారుచేయాలో ఒక పప్పెట్ (తోలుబొమ్మలాట) లాగ ఉపయోగ పడుతుంది.

**బాబింగ్ మరియు బటర్ ఫ్లై (సీతాకోకచిలుక)** : బాబింగ్ సీతాకోక చిలుక బొమ్మను ఎలా తయారుచేయాలో తెలియజేస్తుంది ఈ కార్యక్రమం ఉపయోగం లేని వస్తువుల నుండి బొమ్మలు చేయడం ఎలాగో తెలియజేస్తుంది. https//nrocr.gor.in / 55ats 34tt 81 tccb 4 fid 806025/file/57/do300d 16/35/c69a20c bpc2.

**ఓరిగామి సిరీస్ :** పిల్లి, కల్లిస్, మాడ్యూలర్, ఓరిగామి, బాల్‌బుక్ మార్క్, మడత పేపర్ హాడ్, లార్డ్ గణేష్, స్వీట్ మోదక్, మథర్‌థెరిస్సా యొక్క మందుల పర్సు, నోటుబుక్స్ మొదలైనవి.

**గణిత కార్యాచరణ** (Activity) 031 ఈ కార్యక్రమం వివిధ రకాలుగా కాగితాలను మడతపెట్టి కృత్యాల ద్వారా రేఖాగణిత బొమ్మలు మరియు ఆకారాలు చేయడం తెలియజేస్తుంది.

**గణిత కార్యాచరణ :** వీడియోల ద్వారా గణిత భావనలను వివరించడానికి ధృవీకరించడానికి మరియు ప్రదర్శించడానికి వివిధరకాలైన కృత్యాలు ఉన్నాయి.

**ఖేల్ ఖేల్ మే ముఖోట్** (ఆటల్లో మాస్క్ వాడటం) ఈ కార్యక్రమంలో పిల్లలు మిక్స్ మెటీరియల్స్ ఉపయోగించి వివిధ రకాల మాస్కులను తయారుచేశారు. బాలభవన్‌లో ప్రదర్శించారు.

**రండి తోలుబొమ్మలను తయారుచేద్దాం :** ఈ కార్యక్రమంలో నిపుణుల సహాయంతో తోలుబొమ్మలను తయారుచేయడం జరుగుతుంది.

**పిల్లి వచ్చింది ఎలుక పరుగెత్తింది :** ఈ కార్యక్రమంలో మాస్క్‌లు ముఖ్యంగా పేపర్‌మాస్క్‌లు తయారుచేయడం ఈ మాస్క్‌లు తయారుచేసే సందర్భంలో పిల్లలు పేపర్లు చూచి మరియు అతికించడం ద్వారా తయారుచేస్తారు. ఈ పద్ధతి పిల్లలతో సొంతంగా మాస్క్‌లు తయారు చేయించవచ్చు. మాస్కుల తయారీ గురించి బోధించడానికి వీలుకాదు.

**భరతనాట్యం** – (BT.M-918, BT-M-919, BT.M-920 B.T.M-909 &B.T.M - 911) ఈ కార్యక్రమం భరతనాట్యం ప్రత్యేక లక్షణాల గురించి ప్రేక్షకులకు పరిచయం చేయడం, శరీర మరియు మనస్సు సమన్వయం భారతదేశం యొక్క శాస్త్రీయ నృత్యం – పరిచయం ఐదు– జతి – చారిత్రక పద భేదాలు, పాద కదలికలు, స్థానాలు, బేసిక్స్ ఆఫ్ డ్యాన్స్ – 1 బేసిక్స్ ఆఫ్ డ్యాన్స్ – 2 మరియు బేసిక్స్ ఆఫ్ డ్యాన్స్ – 3, హావభావాల భాష, చేతి సంజ్ఞలు, హావభావాల ఉపయోగాలు, సంజ్ఞ యొక్క ఉపయోగాలు అర్థపతక, సంజ్ఞల ఉపయోగాలు, దృష్టి మరియు గ్రీవ ఉపయోగాలు తెలుసుకోవచ్చు.

భరత నాట్యం – బేసిక్స్ ఆఫ్ డ్యాన్స్, పార్ట్, మరియు –14 భరతనాట్యం – 01 మరియు 02 (క్లాసికల్ డాన్స్ ఆఫ్ ఇండియా) ఈ కార్యక్రమం భరతనాట్యం యొక్క ప్రత్యేకలక్షణాలను గురించి ప్రేక్షకులకు తెలియజేస్తుంది.

శ్రీమతి గీతాచంద్రన్ భరతనాట్యం యొక్క ప్రత్యేక కళాకారులు ఆహ్లాదకరమైన ఆకర్షణీయమైన శైలితో హస్తముద్ర ప్రదర్శిస్తుంది. మరియు పిల్లలతో సంభాషిస్తుంది

**మణిపురి నాట్యం (మణిపురి)** 1d2 BT- M-095, B.T.M-944 ఇది క్లాసికల్ డాన్స్ ఆఫ్ ఇండియా సిరీస్ కింద మణిపురి డాన్స్‌లో రెండవది. ఇది నృత్యరూపకం అరికాలి కదలికపై దృష్టి పెడుతుంది.

**కథక్** (Kathas Parichay) (part-1,2,3,4) (BT-M-086) ప్రఖ్యాత కథక్ డ్యాన్సర్ ఉమాశర్మ, శ్రీకృష్ణ భగవానుడు కౌమారదశలో ఉన్నప్పుడు అతని జీవితంలోని ఒక సంఘటనను వివరించారు. ఈ సంఘటన లేక ఎపిసోడ్‌ను కలేయానాగమంతన్ (కాళియ మర్దనం) అని పిలుస్తారు. దీని ఆధారంగా కథక్ డాన్స్ ప్రదర్శింపబడుతుంది.

**కథాకళి – 01** (ఇది క్లాసికల్ డ్యాన్స్ ఆఫ్ ఇండియా) (B.T.M - 095) క్లాసికల్ డ్యాన్స్ ఆఫ్ ఇండియా సిరిస్‌లో "కథాకళి" పై రెండు కార్యక్రమాల ప్రత్యేక లక్షణాలను హైలైట్ చేస్తాయి. కథాకళి విలాసవంతమైన మేకప్ కాస్ట్యూమ్స్, సంగీత వాయిద్యాల కళ

**ఇక్కత్ నేత** (ఇంగ్లీషు) 01 (Ikkat Weaving) ఇక్కత్ నేత, ఇక్కడ చర్చనీయాంశం 'నేత' ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి భిన్నంగా ఉంటుంది. ఇది గుజరాత్, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రాల చేనేత కళను వివరిస్తుంది.

**సత్రియా డాన్స్ – అస్సాం :** 15 వ శతాబ్దంలో భక్తి ఉద్యమంలో అభివృద్ధి చేసిన భారతదేశ శాస్త్రీయ నృత్యాలలో సత్రియా డాన్స్ ఒకటి ఈ వీడియో NCERT, CIET సంయుక్త సహకారంలో నిర్వహించిన ఉపన్యాస ప్రదర్శన https// nrocr.gov.in

**హమారే వాద్య యంత్రం :** (BT.M.025) ఈ కార్యక్రమం ప్రధానంగా నాలుగు రకాల వాద్య యంత్రాల గురించి బాగా తెలుసుకొనుట ముఖ్యంగా తీగ యంత్రం రకం వాయిద్యాల గురించి మరియు వివిధ రకాలైన సాధన యంత్రాన్ని ఎలా పునర్వ్యవస్థీకరించాలి అని తెలుసుకొంటారు.

**ఇప్పుడు ఏం చెయ్యాలి :** మూకాభినయం (మూర్ అభినే) Ab kya karina (Mookabhinay) (B.T-M-166) ఇది నిశ్శబ్ద కార్యక్రమం సాధారణంగా చేసే పద్ధతికి భిన్నంగా పని చేయటానికి పిల్లలను ప్రోత్సహించడం దీని లక్ష్యం.

రవీంద్ర సంగీత్ "లోళ్ గీత్‌బోల్" (పాట, స్కాటిస్ బెల్ల డాన్స్ తో లేక రస్తన్ నాటికే)

రవీంద్రనాథ రాగూర్ 150 వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళిగా డిశంబర్, 20 2011 NCERT వేడుకలు నిర్వహించింది అతని జీవిత చరిత్ర ప్రదర్శనతోపాటు ఉపాధ్యాయులు పాటలు పాడారు. ప్రఖ్యాత సంగీత గురువు దేబుచౌదరి ఒక సంగీత కార్యక్రమం చేశారు.

**బంగ్లా పద్యం :** రవీంద్రనాథఠాగూర్ 150 వ జయంతి సందర్భంగా నివాళిగా డిశంబరు 20, 2011 న NCERT వేడుకలు నిర్వహించింది. అతని జీవిత చరిత్ర ప్రదర్శనతో పాటు ఉపాధ్యాయులు పాటలు పాడారు. 2011 డిశంబరులో వేడుకలు నిర్వహించారు.

ప్రాథమికోన్నత తరగతులకు (అద్దం ఆట, Mirror Game) థియేటర్ కృత్యాలు (BRD - M –529) 40 లేక 45 మంది విద్యార్థులు తరగతిలో ఆటగాళ్ళుగా పాల్గొంటారు. ఒక విద్యార్థి కర్తగా మరొక విద్యార్థి ప్రతిబింబంగా నటిస్తూ అద్దం ఆట ఆడతారు.

**కిషన్‌గా ఉడాన్ ఖటోలా :** ఈ కార్యక్రమం తరగతి బోధన అభ్యసన ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థి కొత్త ఆలోచనలను అన్వేషించి సృష్టిస్తాడు.

రోజ్ బదల్తే కైసే చాంద్ (Roz bedalte kaise chand) (changunghman - part - I) ఒక బాలుడు చంద్రుని బొమ్మ గీసే పనిలో ఉన్నాడు. అతను నెల రోజులుగా మారుతున్న చంద్రున్ని ప్రతిరోజూ చిత్రించే పనిలో ఉన్నాడు. అతను పెయింట్ / రంగులు వేస్తున్నప్పుడు యానిమేటెడ్ పాత్ర అతనికి చంద్రుని కథను మరియు రెక్కల గుర్రం కథ చెబుతుంది.

**రోజూ చంద్రుడు ఎలా మారుతున్నాడు :** తరగతిలో ఒక విద్యార్థిని ఒక పెద్ద బస్సు తన బొటనవేలు కంటే చిన్నదిగా ఎలా కన్పిస్తుందో చూపిస్తుంది. ఎందుకంటే అది చాల దూరంలో ఉంది. ఒక బాలుడు తన గోలి చంద్రుడు మాదిరిగానే ఉందని ఆమె గోలీ తీసేసి చంద్రుడు పెద్దగా ఉన్నాడని చూపిస్తుంది. ఎందుకంటే ఇది చంద్రుడిని పూర్తిగా కప్పేస్తుందని ఆమెకు చూపిస్తాడు.

**కళ్ళు మోసపోవడం :** (Mooring mom / Ankham Kadloka) కదిలే చంద్రుడు ఆకాశం ద్వారా సూర్యుని మేఘాల గుండా చంద్రుడు కదులుతున్నట్లు ఉండే ఉదాహరణను చిత్రం భూమి యొక్క భ్రమణాన్ని చంద్రుని భ్రమణంతో మరియు సూర్యుని కదలిక అంతా భ్రమ అని వివరిస్తుంది.

**ఏక్ జతన్ అవుర్ :** ఇది శివక్ సమాఖ్య యొక్క కార్యక్రమం. కనీస అభ్యసనస్థాయిల ఆధారంగా ఉపాధ్యాయులు బోధనా సామాగ్రి బోధన పద్ధతులు ఎలా పెంపొందిస్తారో తెలుపుతుంది. ఈ కార్యక్రమానికి 1997 లో జపాన్ బహుమతి వచ్చింది.

**ఒక పుట్టిన రోజు పార్టీ :** ఊహించడం, చూడడం, నమ్మకం జిరాఫీ యానిమేషన్ అడవిలో చూపడం.

**ఆకాశంలో గడ్డి లేదు (No grass in the sky) :** విద్యార్థులకు వాస్తవాలను అందించడమేకాదు అభ్యాసాన్ని మరింత సృజనాత్మకంగా మార్చడం ఉపాధ్యాయుల బాధ్యత. ఈ వీడియోలో ఉపాధ్యాయుడు తరగతి గది అభ్యాసాన్ని సరళమైన సృజనాత్మక కృత్యాలను ఎంత సరదాగా విద్యార్థి చేయవచ్చో దానికి విద్యార్థి అభ్యసనంలో ప్రాధాన్యమివ్వడం జరిగింది.

**ఆధారం నుండి ఆకారం :** ఈ కార్యక్రమంలో ఆధారం నుండి ఆకారం తయారుచేసే ప్రక్రియలు ఉదాహరణలతో తెలిపారు.

**రంగుల స్ప్రే :** ఈ కార్యక్రమంలో ఆకృతుల ద్వారా రంగుల ఉపయోగాలను బొమ్మలకు సంబంధించిన పద్ధతిని వివరించారు.

**Sodium Rap (Audio)** https://nroer.gov.in/55ab34ff81fccb4f1d806025/ file/59f024ca16b51c59f65dfb62.

**How Metals Are (Audio)** https://nroer.gov.in/55ab34ff81fccb4f1d806025/file/59d5cfa916b51c458daf9249

**Sex determination in Human (video)** https://youtu.be/YVHDgyhS9pA

**Dazzling Flame (audio)** https://nroer.gov.in/55ab34ff81fccb4f1d806025/ file/59f0240716b51c59f65dfa43

**Sodium Rap (Video)** https://www.youtube.com/watch?v=fl13QIGxiZA

**Candle's Flame (audio)** https://nroer.gov.in/55ab34ff81fccb4f1d806025/file/59f023ed16b51c59f65dfa15

**Candle's Flame (Video)** https://www.youtube.com/watch?v=ZyAvCq-8uo& feature=youtu.be

**DOLLY (video)** https://www.youtube.com/watch?v=-JidbymamRE&feature=youtu.be

**Sex determination in Human (video)** https://www.youtube.com/watch?v=YVHDgyhS9pA&feature=youtu.be

**FRICTION HELPS MONKEY TO CLIMB THE TREE (Video)** https://www.youtube.com/watch?v=gRQYgE5b2iE&feature=youtu.be Module 3 - Art Integrated Learning.indd 84 19-08-2019 13:25:35 Art Integrated Learning 85

**Thundering and lightening (graphic story)** https://www.youtube.com/watch?v=51nDyzMMo38&feature=youtu.be

**Light (Audio)** https://nroer.gov.in/55ab34ff81fccb4f1d806025/file/59f0244716b51c59f65dfad0

**Model Of Eye - Wonderful Model To Understand The Working Of The Eye (video)** https://nroer.gov.in/55ab34ff81fccb4f1d806025/page/5699f8c481fccb15fb21412d

**What is light (video)** https://www.youtube.com/watch?v=JTj5kvgy_mo&feature=youtu.be

**Flip It – Moon (video)** https://nroer.gov.in/55ab34ff81fccb4f1d806025/page/5699f87f81fccb15fb213df1

**Phases of Moon (video)** https://nroer.gov.in/55ab34ff81fccb4f1d806025/page/5699ffec81fccb15fb21970c.